WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఫిబ్రవరి 21, 2025 | సంపుటి - 21 | సంచిక 156 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రశ్న

సున్నితమైన ఎన్నో పూలను
మేమే మోస్తున్నాం అని విర్రవీగే
కొమ్మల్లారా...
మిమ్మల్ని అనుక్షణం కంటికి
రెప్పలా కాపాడుతూ
మీకండగా ఉండేది ఎవరు?
కాండం
అది కూడా అలాగే అపార్థం
చేసుకుంటే అహంభావం
పెంచుకుంటే
ఎన్నాళ్లనుంచో మీ కోసమే
త్యాగం చేస్తూ అజ్ఞాతవాసం
గావిస్తూ అడుగునే పడి ఉన్న
వేళ్ల మాటేమిటి?..

- అలిశెట్టి ప్రభాకర్

### మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల
# దోపిడీని అడ్డుకోండి
## చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం

- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీళ్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు



కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2



## కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి

**నిజామాబాద్, నినాదం:** జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. 2

### ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు
## కేంద్రం హెచ్చరిక

- ఎ రేటెడ్ కంటెంట్ లేకుండా చూడాలని ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, నినాదం:** 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ 2


## ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన సీఎం

**హైదరాబాద్,నినాదం:** నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజర య్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబ జార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కొడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది. 2



## కల్లుతాగి ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతు

**హైదరాబాద్, నినాదం:** కల్లు సేవించి చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు చనిపోయిన సంఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జిన్నారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన నరేష్(26) అనే యువకుడు తన స్నేహితుడు పల్లపోలు శంకర్(22)లతో కలిసి వావిలాల గ్రామ శివారులో కల్లు తాగడానికి వెళ్లారు. 2



# గుండెల్లో దడ దడ.. ఇంకా..

## ఆ ఘోరకలికి పన్నెండేండ్లు

## కదిలిస్తే కన్నీళ్లు

రక్తమోడిన హైదరాబాద్ | దద్దరిల్లిన దిల్‌సుఖ్ నగర్ | మంచిర్యాలలో విషాద జ్ఞాపకాలు

BLAST

సరిగ్గా పన్నెండేళ్ల క్రితం... ఇదే రోజు... సాయంత్రం సమయంలో చల్లగాలికి బయటికి వచ్చిన యువకులు, విద్యార్థులు. దిల్ షుక్ నగర్ ఏరియాలో పిచ్చాపాటి గా మాట్లాడుకుంటూ, ఒకరికొకరు కలు సుకుంటూ, పలకరించుకుంటూ , ముఖంలో నవ్వులు చిందిం చుకుంటూ మాట్లాడుకుంటున్న సమయం... హఠాత్తుగా సెకండ్ల వ్యవధిలో జంట పేలుళ్లు... ఏం జరిగిందో అర్థం చేసుకునే లోపే.., తమతో మాట్లాడుతూ ఉన్న స్నేహితుల రక్తము ముద్దలు.. చెల్లా చెదురుగా మిత్రులు... కాళ్లు పోయి ఒకరు, చేతులు తెగి పోయి ఒకరు..పొట్ట పగిలి పేగులు బయటికి వచ్చి ఒకరు. ఇది ఆనాటి దృశ్యం.ఇక నాడు గాయాల పాలై కోలుకుని చిన్నచితగా పని చేసు కుంటున్న వారు ఇప్పటికీ సన్నగా వణుకుతూనే ఆ సంఘటన వివ రించారు. వారి కళ్లల్లో ఇప్పటికీ ఆ భయమే కనిపించింది. కళ్ళ ముందు జరిగిన పేలుడు ఇంకా వారి మనసులో ఆ భయాన్ని ఆ అలజడిని మర్చిపోనివ్వడం లేదు.

**స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 19( నినాదం):**

2013 ఫిబ్రవరి 21 న ఇండియన్ ముజాహిద్ అనే తీవ్రవాద సంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ సృష్టించిన మారణ హోమం ఇంకా ప్రజల మనసుల నుంచి చెరిగి పోలేదు. 18 మంది యువకులు చనిపోగా, 130 మందికి పైగా గాయపడ్డ ఈ ఘోర దుర్ఘటనలో క్షత గాత్రులు అక్కడక్కడా ఉన్నారు. హైదరాబాద్ లో ఆనాడు జరిగిన ఈ మరణ హోమం లో మంచిర్యాల జిల్లా వాసులు ఇద్దరు రక్తపు ముద్దలై ప్రాణాలు విడవగా, మరో ఇద్దరు యువకులు చాలా కాలం పాటు ఆసుపత్రిలో ఉండి ప్రస్తుతం చిన్నచితక పనులు చేసుకుంటూ కాలం వెలదీస్తున్నారు. దగ్గర బంధువులైన వీరంతా ఆరోజు సాయంత్రం కోణార్క్ థియేటర్ సమయంలో కలుసుకొని పిచ్చపాటిగా మాట్లాడుకుంటున్నారు. 2

### పోరాడి సాధించుకున్న హక్కులను
# పాలకులు హరిస్తున్నరు..
## భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్




**హైదరాబాద్, నినాదం:** స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకు లు హరిస్తున్నారని భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ అన్నారు. బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూర్వ విప్లవ విద్యార్థులు 50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇప్పుడు ఈ దేశంలోని బి జె పి పాలనలో ప్రజలకు మేలు జరగ దని. దోపిడీ హింస దౌర్జన్యాలు పెరుగు తున్నాయన్నారు. ఇవి పోవాలంటే సమాజంలో విప్లవం రావాల్సిన అవస రం ఉందని, ఇవన్నీ దూరం కావాలంటే ఐక్య ఉద్యమాలు కూడా అవసరమ న్నారు. 1920లో దేశంలో ఎటువంటి ఆర్థిక సంక్షోభం ఉండేదో ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందని, నాడు భగత్ సింగ్ విప్లవోద్యమాలను నిర్మించి

▸▸తరువాయి 2లో

### 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం
## యాదిలో..

2



- ఈ నెల 20 ...21 తేదీల్లో హైదరాబాదులో ఆర్ఎస్‌యు పూర్వ విద్యార్థుల సభలు...
- ప్రజాయుద్ధ ప్రస్తానంలో యుద్ధం సద్దుమణిగిందా... నిశ్శబ్ద యుద్ధమా..!.
- మూగబోయిన పెద్దపల్లి డివిజన్
- నేలకొరిగిన నేతలు.. లొంగిన అధినాయకులు
- ఐదు పదుల చరిత్రకు ఆనవాళ్లు కొన్ని..



### కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్
## గ్రాఫ్ పడిపోతుందా?

కెసిఆర్ ఇంకా పగటి కలలు కంటున్నాడు: పిసిసి చీఫ్

**నిజామాబాద్, నినాదం:** కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. 2






### యూనివర్సిటీలపై
# కేంద్రం కుట్రలు

- రాష్ట్రాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలి
- దీనికోసం కలసి పోరాడుదాం
- తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న భట్టి

వివరాలు 2లో..

### కృష్ణాజలాలపై మొదటి
## ద్రోహి కెసిఆర్

దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

2

అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్ :కిషన్ రెడ్డి



### ద్వారంపూడిలో అతిపెద్ద
## ఆదియోగి విగ్రహం

కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు

శివరాత్రి రోజు ఆవిష్కరణ 4



# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్‌డి పక్షాన పలువురు సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

2

*దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు.*

**న్యూఢిల్లీ, నినాదం:** 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

## ఎన్నిక ఏదైనా విజయం మనదే

- ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ నేతలకు బిజెపి మధ్యాహ్న విందు




# పల్లెల్లో భయం.. భయం

2

- సరిహద్దు అడవుల్లోనే పులి మకాం
- టైగర్ జోన్‌గా మారిన తూర్పు అడవులు
- రోజుకో చోట కన్పిస్తున్న పెద్దపులి
- అడుగు జాడలను గుర్తించిన అటవీ అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

రాష్ట్ర సరిహద్దు అడవులు దాటి తెలంగాణ అడవుల్లో ప్రవేశించిన పెద్ద పులి గత వారం రోజులుగా ఇటు పల్లె వాసులను, అటు ఫారెస్ట్ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని గోదావరినది దాటి వచ్చిన పులి తూర్పు అడవుల్లోనే మకాం వేసింది. గత వారం రోజులుగా రోజుకోచోట కన్పిస్తూ అటవీ గ్రామాల ప్రజలను భయం గుప్పిట్లోకి నెట్టేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని

## ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.

## పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్న పాలకులు

దేశాన్ని సమర్థం చేశారన్నారు. అలాగే రాడికల్ స్టూడెంట్స్ కూడా ఉద్యమాలు నిర్మించి ప్రజలను జాగ్రత్తగా చేశారన్నారు. . స్వతంత్ర ఉద్యమ కాలంలో పోరాడి సాధించుకున్న హక్కులను కూడా నేటి పాలకులు అరిస్తున్నారని, ప్రజల మౌలిక హక్కులకు కూడా కాలరాస్తున్నారన్నారు. . బ్రిడ్స్ పాలకులను ఎదిరించడానికి భారతదేశంలో గద్దర్ పార్టీ పుడితే నేడి సమాజాన్ని మార్పు కోసం రాడికల్ విద్యార్థులు పోరాడారాణి జగ్మోహన్ సింగ్ అన్నారు. పాలకులు ఇప్పుడు నేరుగానే ప్రజలపై యుద్ధం చేస్తున్నారని అంటున్నారన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సంక్షోభ కాలంలో మనుషులు మిగలడమే ఒక సవాలుగా మారిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో 70, 80ల కాలం నాటి విద్యార్థి పోరాటాలు సమాజానికి మార్గదర్శకం కావాలని అన్నారు. విద్యార్థులందరికి చైతన్య దీపికగా ఉన్నటువంటి వరవరరావు ఈరోజు జైలు నిబంధనలో ఉన్నారని ఆర్ ఎస్ యు ప్రారంభంలో ఒకరైన శివారెడ్డి అన్నారు. భారత విప్లవోద్యమంలో వస్తున్న నేపథ్యంలో తెలంగాణలో నిర్మించిన పోరాటమే విప్లవానికి బాటగా నిలుస్తుంది అన్నారు. విప్లవోద్యమ విజయానికి విప్లవ విద్యార్థి ఉద్యమం అవసరమన్నారు. దానికోసమే రాడికల్ విద్యార్థి సంఘం ఏర్పడిందన్నారు.

ప్రపంచీకరణ తర్వాత జాతీయ రాజ్యాలు నశించిపోయాయని డాక్టర్ గోపీనాథ్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలన్నీ ప్రపంచ కాబూలీవాలాలనీ వ్యాఖ్యానించారు. 780ల కాలంలో విద్యార్థులు ఉద్యమాల్లోకి వచ్చేవాళ్ళు నేడు ఆ పరిస్థితి లేదు అన్నారు. హాస్యం ఒకటే అయినప్పుడు పార్టీలన్నీ ఏకం కావాలని అన్నారు. సమాజ మార్పు కోసం కోరే వాళ్లంతా ఏకతాటి పైకి రావాలని అన్నారు. 70 ఏళ్ల కాలంలో విశ్వవిద్యాలయాలన్నీ విప్లవ కేంద్రాలుగా ఉన్నాయని ఒకప్పటి పిడిఎస్ యు నాయకుడు ప్రదీప్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదు. అన్ని విలువలపై ముప్పేట దాడి జరుగుతున్న సందర్భంలో అందరూ ఐక్యంగా ఉద్యమాలు నిర్మించి ఫాసిజాన్ని ఓడించాలన్నారు.

70, 80 కాలం నాటి విద్యార్థి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు వాటిని ముందుకు తీసుకుపోవాలని సూరపనేని జనార్దన్ సోదరుడు మోహన్ రావు అన్నారు. ఆర్ఎస్యు విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికే నేను మార్క్సిజాన్ని చదువుకున్నానని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. 80వ దశకంలో తరగతి గదిలో విద్యార్థులకు ప్రొఫెసర్లకు మధ్య చర్చ జరిగేదని ఇప్పుడు అలాంటి వాతావరణం లేదని అన్నారు. నాటి విద్యార్థులు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేసేవారు అన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదన్నారు. విలువలు మృగ్యమైన ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలను నిలబెట్టడమే ఎలా అనేది మన ముందున్న ప్రశ్న అని అన్నారు.

## ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతు

కల్లు సేవించిన అనంతరం పీర్ష చెరువులోకి ఈతకు వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండడంతో నరేష్, శంకర్‌లు మునిగిపోయారు. స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు చెరువులో గాలింపు చర్యలు చేపట్టి వారి మృతదేహాలను బయటకు తీశారు. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వాళ్ల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నాగలక్ష్మి తెలిపారు.

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండిరచారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతుందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని, ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.




# గుండెల్లో దడ దడ... ఇంకా..



నినాదం ప్రతినిధి దుస్సశివప్రసాద్ కు ఆనాటి సంఘటనను వివరిస్తున్న మహేష్, రంజిత్ లు



**మొదటిపేజీ తరువాయి**

ముందు రోజే వచ్చిన విజయ్, రాజశేఖర్లతో మాట్లాడుతుండగా 100 మీటర్ల అవతల మొదటి బాంబ్ బ్లాస్ట్ జరిగింది. బస్సు టైర్ పగిలిందనో, ఏదో జరిగి ఉంటుందనినో చర్చించుకునే లోపే రాజశేఖర్, విజయ్,మహేష్, రంజిత్ లు మాట్లాడుకున్న దగ్గర మరో బాంబు పేలింది. నలుగురిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా మహేష్, రంజిత్ లు ఆస్పత్రిలో కోలుకున్నారు.

**270 కుట్లు..**

ఇత్తినేని మహేష్ ఒంట్లో తలభాగం తప్ప మెడ కింద నుంచి ఒళ్లంతా తీవ్ర గాయాలయ్యాయి. రెండు భుజాలతో పాటు పొట్ట, నడుము, కాళ్ల వరకు కూడా తీవ్ర గాయాలు కాగా వైద్యులు అత్యంత క్రిటికల్ సర్జరీలు చేశారు. ఒంటినిండా కోతలతో 270 కుట్లు ఆయనకు వేయాల్సి వచ్చింది. అలాగే ఎడమకాలు పెద్ద వేలు సైతం తొలగించాల్సి వచ్చింది. మరో విషయం ఏంటంటే కుడికాలు పాదం పైన ఉన్న గాయం నుండి ఈ మధ్యనే ఒక ఇనుప ముక్క బయటకు తీయాల్సి వచ్చింది. అంటే 12 ఏళ్లుగా బాధితులు ఇంకా ఆనాటి గాయాలతో అల్లాడుతూనే ఉన్నారు. గుడి పేటలో ఉంటున్న మహేష్ ను పలకరించగా ఆనాటి సంఘటన పూసగుచ్చినట్టు వివరించాడు. ఓ దశలో ఇంకా వణుకుతూనే మాట్లాడాడు. సంఘటనను చెబుతున్న క్రమంలో కన్నీటి పర్యంతమయ్యారు. ఇంకా ఎవరైనా హైదరాబాద్ పోతున్నారన్నా, వస్తున్నారన్నా తనకు భయమేస్తుందని, ఎక్కడైనా పాత సైకిల్ లాంటిది కనపడితే తనకి ఇంకా వణుకు వస్తుందని భయం వ్యక్తం చేశారు. ఆనాడు సైకిల్ బాంబే పేలినట్టు తమకు తర్వాత తెలిసిందన్నారు. మహేష్ తల్లి దండ్రులు సోదరులు 'నినాదం'తో మాట్లాడుతూ.., చాలా భయాందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏమాత్రం ఆదుకోలేదని, హైదరాబాదులో ఉన్నప్పుడు వైద్య ఖర్చులకు మాత్రం యాభై వేలు ఇచ్చారని వాపోయారు.

**భయంతో హైదరాబాద్ వెళ్లలే...**

ఈ బాంబు పేలుళ్లలో గాయపడ్డ ఒడ్డే రంజిత్ ఆ తర్వాత హైదరాబాద్ పోలేదు. బీటెక్ చదువుతున్న సమయంలో ఆయన ఈ పేలుళ్లలో గాయపడ్డాడు. దాంతో తల్లిదండ్రులు ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన తర్వాత మళ్లీ హైదరాబాద్ పంపలేదు. దాంతో రంజిత్ చదువు ఆగిపోయింది. ఇప్పుడు నంనూర్ గ్రామంలో టెంట్ హౌస్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. అయనను పలకరించగా.., "అమ్మానాన్నలు చాలా భయపడ్డారు. నేను కూడా మళ్లీ హైదరాబాద్ వెళ్లే ధైర్యం చేయలేదు. ఇక్కడ ఉంటే ఎలాగోలా బతకచ్చని డిసైడ్ చేసుకొని ఆర్ అండ్ ఆర్ పునరావాస కాలనీలో టెంట్ హౌస్ పెట్టుకొని నడుపుకుంటున్నాను. నాకు ఇప్పటికీ ఆ సంఘటన గుర్తుకు వస్తే చాలా భయం కలుగుతుంది. ఇంకా నా చేతి వేలులో ఇనుప ముక్క ఉంది.మా సోదరుడు రాజశేఖర్ ఈ సంఘటనలో చనిపోయాడు. మా కుటుంబాలు బాధలో ఉన్నాయి" అంటూ కంటతడి పెట్టుకున్నాడు. కాగా విజయ్, రాజశేఖర్ల తల్లిదండ్రులు మాట్లాడుతూ తీవ్రంగా కలత చెందారు. ఘోరం జరిగిపోయింది అంటూ కంటతడి పెట్టారు. కానిస్టేబుల్ అవుతాడనుకుంటే కాటికి వెళ్లిపోయాడంటూ విజయ్ తల్లి తండ్రి కన్నీటి పర్యంతమయ్యారు.

**మరింత పర్యవేక్షణ అవసరం.**

కాగా హైదరాబాదు లాంటి అతిపెద్ద సిటీలో ఏ ప్రాంతంలో ఎవరు వస్తున్నారో, పోతున్నారో తెలియకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు కేవలం వాళ్ళ వ్యక్తిగత అవసరాల మేరకే పరిపాలన చేస్తున్నాయని, ప్రజల భద్రత విషయంలో ఇంకా నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నాయని పలువురు వ్యాఖ్యానించారు. తీవ్రవాదుల జాడలను పసిగట్టాల్సిన ఇంటలిజెన్స్ కొంతకాలంగా అచేతనంగా ఉందంటూ వారు ఆరోపించారు. ఇకనైనా హైదరాబాద్ లాంటి మహానగరాలలో ప్రజలు క్షేమంగా ఉండేలా ప్రభుత్వాలు శాంతి భద్రతల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



మృతులు రాజశేఖర్, విజయ్

# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు.

## ఎన్నిక ఏదైనా విజయం మనదే

ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఏదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది.

# పల్లెల్లో భయం...భయం

అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి అడుగు జాడలను అటవీ శాఖ అధికారులు గుర్తించి ఈప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ధృవీకరించారు. దీంతో అటవీగ్రామాల్లో భయం నెలకొంది. సామాన్య ప్రజలు, రైతులు ఇల్లు విడిచి బయటకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.

**కలవర పెడుతున్న పులి సంచారం...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పెద్దపులి సంచారం ప్రజలను కలవరపెడుతోంది. గత పది రోజుల క్రితం మహదేవపూర్ మండలం పల్గుల ఎస్సీ కాలనీ నీలగిరి వనంలో పులి సంచరించినట్లు ఆనవాళ్లు కనపడ్డాయి. అదే గ్రామానికి చెందిన నిట్టూరి బాపు అనే రైతు ఎడ్లబండిపై చేనుకు వెళ్తుండగా మార్గమధ్యలో పులి నడుచుకుంటూ వెళ్తుండగా చూసినట్లు రైతు గ్రామస్తులతో పాటు అటవీ అధికారులకు తెలిపాడు. అనంతరం మహదేవపూర్ మండలం అన్నారం, బీరాసాగర్, కుదురుపల్లి అడవుల్లో రెండు రోజులు సంచరించినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం కాళేశ్వరం పలుగుల మధ్యలో అటవీ ప్రాంతంలో మహదేవపూర్ కు చెందిన తుంగల గోవర్ధన్, బియ్యం మహేందర్ లు పలుగుల నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో పెద్దపులి ద్విచక్ర వాహనం వెంట పడినట్లు వారు తెలిపారు. గురువారం కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద పులి అడుగులను గ్రామస్థులు గుర్తించారు.

**గాలిస్తున్న ఫారెస్ట్ అధికారులు...**

మహాదేవ్‌పూర్‌తో పాటు నస్తూర్‌పల్లి, కాళేశ్వరం అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు పెద్దపులి అడుగు జాడలను గుర్తించారు. పులి సంచారంపై స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అప్రమత్తమైన అటవీ అధికారులు ఆయా ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టగా పులి అడుగు జాడలు కన్పించడంతో వాటిని పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు ధృవీకరిస్తూ ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**పులి కదలికలపై ట్రాకింగ్ కెమెరాలు...**

జయశంకర్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పులి కదలికలను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు ట్రాకింగ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే కెమెరాలకు చిక్కకుండా పులి వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్నది . కేవలం పులి అడుగు జాడలను గుర్తించిన అటవీశాఖ అధికారులు ఒక్క అడుగు ముందుకు సాగలేకపోతున్నారు. రోజుకో



చోట కన్పిస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తోంది. ఈ క్రమంలో పులి జాడ కోసం ఆయా అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.

**భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు...**

పులి సంచారంతో అటవీ గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అనేక గ్రామాల్లోనిప్రజలు నిత్యం అటవీ ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా అటవీ ప్రాంతం మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో పులి సంచారంతో ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. అటవీ శాఖ అధికారులు సైతం అప్రమత్తమై ప్రజలకు తగు జాగ్రత్తలు చెబుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారు.

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

**తిరువనంతపురం, నినాదం:**

యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢల్లీనుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు.

## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కెసిఆర్

హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రె అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు.

రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. గురువారం యాదాద్రిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అన్నివర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.

# మొద్దు నిద్రవీడి.. కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

**హైదరాబాద్, నినాదం:**

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు



**IN THE COURT OF THE HON BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S. No. 470 OF 2025

**BETWEEN :**
Sayeeda Unnissa and another ...Plaintiffs
AND
All Concerned and others ...Defendants

NOTICE

To
All Concerned.

This is to inform to the general public, that the above named Plaintiffs have filed the suit for declaration to declare the Plaintiffs are the legal heirs of the deceased Mirza Sadeq Ali who died on 10-11-2023 succeeding to the estate of the deceased i.e. (i) All that the residential Flat Bearing No. B12/F2 on First Floor, bearing municipal No. 1-9-19/86, having built-up area of 398.00 square feet, including common areas, together with undivided share of land 44.17 square yards or 36.93 square meters, situated at Industrial Housing Colony, Zamistanpur, Hyderabad, Telangana State, (ii) All that the house No. 1-9-19/87, TRT B12/F1, ground floor admeasuring 188.84 square yards, with a built up area of 1700 square feet RCC, situated at Industrial Housing Colony, Zamistanpur, Ramnagar, Hyderabad, Telangana State and (iii) All that the part and parcel of domestic land of plot bearing No. 66 & 67/part, in survey No. 107, (Sri Sai Nagar), admeasuring area 300.00 square yards, equivalent to 250.8 square meters, situated at Mallapur Village, Uppal Mandal, Khapra Municipality, Ranga Reddy District, Telangana State. If anybody having any objection or interest can appear in person or through advocate before the above said Hon'ble Court on 07-03-2025 at 10.30 A.M., failing which the matter will be decided in accordance with the law. Hence, this notice.

**Date: 20-02-2025**
**Place: Hyderabad**

**// BY ORDER THE COURT//**
D.VIJAYA KUMAR
Advocate
Off.: D. No. 3-4-1005/4,
Flat No. 403, Sarojini
Devi Residency,
Barkatpura, Hyd -27.
Mobile: +91 98489 33602

**HDB FINANCIAL SERVICES**

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్: శ్రీ బాలాజీ, పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**అనుబంధము-4 (రూల్ -8(1) చూడుము)**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **రుణ ఖాతా నెంబు. 29739628**కు సంబంధించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారులైన: **1) విజయ్ ఎలక్ట్రానిక్స్**, ఇం.నెం. 1-10-823, సాయి టవర్, జ్యోతి నగర్, కరీంనగర్-505001, తెలంగాణ మరియు మరియొక చిరునామా: కరీంనగర్-505001 పరిధిలోని 181.50 చ॥గ॥లు లేదా 151.73 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 247 భాగములో 1026.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి గృహము. **2) కోల భాగ్యలక్ష్మీ**, ఇం.నెం. 10-2-497/ఎ/3, విద్యానగర్, కొత్తయస్వాడ, కరీంనగర్-505001, తెలంగాణ. **3) కోల ప్రశాంతి**, ఇం.నెం. 10-2-497/ఎ/3, విద్యానగర్, కొత్తయస్వాడ, కరీంనగర్- 505001, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేదీ: 11.11.2024 నాటికి రూ. 96,31,055.23 (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల యాభై ఐదు మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని సదరు దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 మరియు 9తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకముదారు **14 ఫిబ్రవరి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని దరఖాస్తుదారుకు/సహ-దరఖాస్తుదారులకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 96,31,055.23 (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల యాభై ఐదు మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & చార్జీల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా దరఖాస్తుదారును/సహ-దరఖాస్తుదారులను/హామీదారును కోరడమైనది.

**సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూల్**

కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం మరియు సబ్ జిల్లా న్యాయపరిధి క్రింద మరియు కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి నందు కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్ ప్రాంతం వద్ద సర్వే నెం. 1230లో మొత్తం ఏరియా 181.50 చ॥గ॥లు లేదా 151.73 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 247 (భాగము)లో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1026.00 చ॥అ॥లు కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తి మున్సిపల్ నెం. 10-2-497/ఎ/3 కలిగి ఉన్న యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 185 మరియు 186లో కొత్తగా నిర్మించబడిన ఇం.నెం. 10-2-437/బి, **తూర్పు:** కె. రామా రావ్ యొక్క ప్లాట్ నెం. 247 భాగములో కొత్తగా నిర్మించబడిన ఇల్లు, **పడమర:** ప్లాట్ నెం. 248 భాగములో కొత్తగా నిర్మించబడిన ఇల్లు.

తేది: 14.02.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1. | దారం శేఖర్ రెడ్డి, దారం మెర్సి రెడ్డి & మేకల పవన్ కళ్యాణ్ / NHL00720010445/ వరంగల్ | తెలంగాణ, పిన్: 506132, వరంగల్, నర్సంపేట పి.ఓ, గవర్నమెంట్ కాలేజి దగ్గర, నర్సంపేట గ్రామం మరియు రెవెన్యూ మండలం, జి.పి. ఇ.నెం. 18-295/3-3తో గల యావదాస్తి. | 16-04-2024 & Rs.8,47,412/- | 19-02-2025 |

తేది: 21 ఫిబ్రవరి-2025, ప్రదేశము: వరంగల్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## సమన్యాయంతో కలుపుకుపోయే మనస్తత్వం

# ఉత్తమ్ దంపతులది

- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి ఇకనైనా నీ బుద్ధి మార్చుకోవాలి
- కాంగ్రెస్ బీసీ నాయకులు



**కోదాడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ పొడుగు హుస్సేన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై ధ్వజమెత్తారు..గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూకోదాడను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ఉత్తమ్ దంపతులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక కార్యకర్త పేరుతో జనాన్ని మోసం చేసేది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజవర్గాల్లో బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీలకు సమ చిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గార్ల చొరవ కాదా అని అన్నారు. అన్ని కులాలను మతాలను వర్గాలను కలుపుకుంటూ అభివృద్ధి ఆశయంతో నియోజవర్గంలో శాంతియుతంగా ప్రజలు జీవిస్తుంటే కులాల పేరుతో విమర్శలు చేస్తే జనమే సహించరని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కందుల కోటేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్,పార సీతయ్య, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, డేగ కొండయ్య, సైదిబాబు, పిండం వెంకటేశ్వర్లు, గుండెలు సూర్యనారాయణ, తిప్పిసేటి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్, నాగిరెడ్డి,కోటయ్య,ముత్తినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట సీఐ వరగంటి రవి అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జమ్మికుంట బాలికల, కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడదని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత, బాలుర పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానం దం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాలుర పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అసంతృప్తిగా ఉన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా గురువారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని పాటీదర్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఉపాధ్యాయ, పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నిలదీయడానికి పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి , టీచర్స్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాస్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, నాయకులు కొండ ఆశన్న, బిజెపి జిల్లా టీచర్స్ సెల్ కన్వీనర్ రణదీష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుడైనా నరేందర్ రెడ్డికి

# పట్టంకట్టండి

### బీజేపీది నియంతృత్వ పాలన... బీసీ గణన సాహసోపేత నిర్ణయం

### అదిలాబాద్ ఇన్చార్జి, పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** కేంద్రంలో బిజెపి నియంతృత్వ పాలన కొనసాగుతుం దని బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని అదిలాబాద్ ఇన్చార్జి మంత్రి దానసరి సీతక్క స్పష్టం చేశారు.. గురువారం ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారంలో పట్టభద్రులు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా వేత్త అయిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు తో కలసి నియోజకవర్గ అభివృద్ధికి జోడెద్దుల పనిచేస్తున్నారని వెల్లడించారు.. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ఓటరును కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ గత 10 ఏళ్లుగా కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను వివరిస్తూ ముందుకెళ్లాలని సూచించారు.. 2014లో గ్యాస్ సిలిండర్ ను 1200 చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1200 ఉన్న సిలిండర్ను 500 కు తగ్గించిందని గుర్తు చేశారు.. అదిలాబాద్ ఎంపీగా గెలిచిన బిజెపి అభ్యర్థి ఈ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకురాలేదని.. విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి మనుషుల కంటే ఎక్కువ జంతువుల మీదనే ప్రేమ ఉందని ఫారెస్ట్ యాక్ట్ సడలించాలని పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధుల విడుదలలో తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ అభివృద్ధికి కొట్లాడాల్సిన ఎంపీలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. రాహుల్ గాంధీ అండతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీ కులగణన సమర్థవంతంగా నిర్వహించిందని.. రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ పార్టీలో బీసీ కుల గణన తప్పులతడుక అనీ విమర్శిస్తున్నాయని అన్నారు.. ఈటల రాజేందర్ మాత్రం కేంద్రం లో బీసీ కులగణన చేసుడు వీలుకాదని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నంది రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55,000 ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా ఇచ్చిందని మరో నాలుగేళ్లలో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ తోనే పట్టబద్రుల సంక్షేమం స్థానికంగా ఉంది సేవ చేస్తా,కాంగ్రెస్ ఎమ్మెల్సి అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికార పార్టీతోనే ఉద్యోగం పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని పుట్ట బద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.గురువారం ఖానాపూర్ నియోజకవర్గం జన్నారంలో పట్టభద్రుల, ఆత్మీయ సమ్మేళనం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 జరిగే పుట్టపర్తిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే స్థానికంగా ఉండి సేవ చూస్తానని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజా ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతులకు స్థానం లేదని ప్రతి సమస్యను పరిష్కరించే సమర్థవంతమైన నాయకులు ఉన్నారని అధికార కాంగ్రెస్ తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని వెల్లడించారు..

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నం బట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం):** జిల్లాలో పత్తి కొనుగోలు పూర్తి అయ్యే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆధార్ వెరిఫికేషన్లో ఓ.టి.పి. ప్రక్రియలో సర్వర్ డౌన్ ఉన్న కారణంగా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని, ప్రస్తుతం సర్వర్ రిస్టోర్ ప్లానింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి టోకెన్ పద్ధతిన పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**కెనరా బ్యాంక్** Syndicate
రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్.
Phone : 040-23208655 / 8332940061
Email : rohyd3rec@canarabank.com

**సవరణ**

సౌత్ ఇండియన్ టైమ్స్ మరియు నినాదం వార్తా పత్రికలలో 20.02.2025న ప్రచురించబడిన అమ్మకపు నోటీస్ ప్రకటనలో
క్ర.సం.3 హైదరాబాద్ ఉప్పల్ బ్రాంచ్- రుణగ్రహీత పేరు మెస్సర్స్ ఆక్వా పాలీప్లాస్ట్ &
క్ర.సం.4 సైదాబాద్ కాలనీ హైదరాబాద్ బ్రాంచ్- రుణగ్రహీత పేరు శ్రీ వనగాల యాదగిరి రెడ్డి వారి ప్రకటనలలో
బయానా తేది 10.03.2025కి బదులుగా 18.02.2025న సా.5.00 గం.లకు అని తప్పుగా తెలుపబడి ఉన్నది.
కావున పైన తెలిపిన విధముగా రెండింటిని సరిగ్గా చదువుకోవల్సిందిగా కోరుతున్నాము. మిగిలిన వివరాలు ఈ ప్రకటనలలో తెలిపినట్లుగా యధాతథం.

తేది: 20.02.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
ప్రధాన కార్యాలయం : "167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015.

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
|---|---|
| **Loan Account No: AP/KRM/JGTL/A000000159.** 1. శ్రీ.అర్మూర్ మహేష్ 2. శ్రీ.అర్మూర్ లక్ష్మీ **స్వాధీనతా తేది : 15.02.2025** | 21.11.2024 & రూ.7,50,837/- (రూపాయలు ఏడు లక్షల యాభై వేల ఎనిమిది వందల ముప్పై ఏడు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, బండలింగాపూర్ గ్రామం వద్దగల ఆర్.సి.ఓ.సి ప్లింత్ ఏరియా 498.01 చ.అ.లతో మొత్తం 122.66 చ.గ.లు లేదా 102.55 చ.మీ.ల విస్తీర్ణంతో నెం.3-101/3 గల ఆర్‌సిసి గృహము యావత్తు మరియు **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** రోడ్డు మరియు ఆర్మూరి వెంకటేష్ ఇల్లు, ఇం.నెం.3-101/4, **పడమర:** నెమురి వెంకటి ఇల్లు, **ఉత్తరం:** ఆర్మూరి నారాయణ ఇల్లు, **దక్షిణం:** పోతుగంటి శ్రీనివాస్ ఖాళీ స్థలం. | |
| **AP/KRM/JGTL/A000000228 & CO/CPC/CPOF/A000002405.** 1. శ్రీ.మేడి రాకేష్ గుప్తా, 2. శ్రీమతి. మేడి మధుశ్రీ **స్వాధీనతా తేది : 15.02.2025** | 21.11.2024 & రూ.32,76,514/- (రూపాయలు ముప్పై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల పధ్నాలుగు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా, మెట్‌పల్లి రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామం & మండలం వద్దగల 1967.07 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మరియు 350.32 చ.అ.ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగియుండి, మొత్తం 259.98 చ.గ.లు లేదా 217.36 చ.మీ.ల విస్తీర్ణం గల, సర్వే నెం.754లో ఆర్‌సిసి రూఫ్ ఇం.నెం.6-55/4 మొదటి మరియు గ్రౌండ్ ఫ్లోర్ గల ఆస్తి యావత్తు. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతెడి పెద్ద గంగారాం ఇల్లు, **ఉత్తరం:** యెగ్యారపు వెంకటాద్రి ఇల్లు, **దక్షిణం:** మేడి విశ్వనాథం మరియు ఇతరుల ఇల్లు. | |
| **AP/WGL/KMAM/A000000066.** 1. శ్రీ.నాగన్న దొంతు, 2. శ్రీమతి.శరోను కుక్కల **స్వాధీనతా తేది : 18.02.2025** | 21.11.2024 & రూ.9,99,892/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై రెండు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** తెలంగాణ రాష్ట్రం-506315, మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, మరిపెడ గ్రామం, నివాసం: ఇం.నెం.5-1-75 వద్దగల అస్సెస్‌మెంట్ నెం.71 భాగం, రీ నెం.71 గల 82.30 చ.గ.లు లేదా 68.81 చ.మీ.ల విస్తీర్ణం ఇం.నెం.5-1-75 గల కొత్తగా నిర్మిస్తున్న గృహము యావత్తు. ఆధార్ నెం.831130350937. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** 100' వెడల్పు పిడబ్ల్యూడి రోడ్డు, **దక్షిణం:** దొంతు సూరయ్య (డోనర్) ఇల్లు, **తూర్పు:** గ్రామ పంచాయతి రోడ్డు, **దక్షిణం:** దొంతు సూరయ్య (డోనర్) ఇల్లు. | |
| **AP/WGL/KMAM/A000000099.** 1. శ్రీ.రాజేష్ కారుమంచి, 2. శ్రీమతి.మాధవి కారుమంచి **స్వాధీనతా తేది : 18.02.2025** | 21.11.2024 & రూ.7,58,286/- (రూపాయలు ఏడు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఆరు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** తెలంగాణ రాష్ట్రం-507208, ఖమ్మం జిల్లా, మంచుకొండ మండలం, మంచుకొండ గ్రామం వద్దగల 709.06 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, 242-00 చ.గ.ల విస్తీర్ణం ఇం.నెం.3-54 గల కొత్తగా నిర్మిస్తున్న ఇల్లు యావత్తు. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** కోట సైదులు ఇల్లు, **దక్షిణం:** జి.పి రోడ్డు, **తూర్పు:** జి.పి రోడ్డు, **పడమర:** నల్లగంట్ల భిక్షం ఇల్లు. | |
| **AP/WGL/KRNR/A000000309.** 1. శ్రీ.గీకురు స్వామి, 2. శ్రీ.గీకురు పద్మ, 3.శ్రీ.గీకురు సాగర్ **స్వాధీనతా తేది : 17.02.2025** | 21.11.2024 & రూ.7,46,925/- (రూపాయలు ఏడు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** సిద్దిపేట రిజిస్ట్రేషన్ జిల్లా మరియు హుస్నాబాద్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో జిపి కుచనపల్లి పరిధిలో జిల్లా యొక్క హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామం వద్దగల 330 చ.గ.లు లేదా 275.88 చ.మీ.లు (ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 48.33 చ.గ.లు లేదా 435 చ.అ.లు) నెం.2-45/1 గల గృహము యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** రేగొండ రోడ్డు, **పడమర:** మడప ప్రేమల ఖాళీ స్థలం, **ఉత్తరం:** చెడమకి వెంకటయ్య ఇల్లు, **దక్షిణం:** తాళ్ళపల్లి సుభాష్ ఇల్లు. | |
| **AP/WGL/KRNR/A000000502 & CO/COF/CPOF/A000003179.** 1. శ్రీ. తోడేటి అనీల్, 2. శ్రీ. గాలి పద్మ, 3. శ్రీ. తోడేటి పోచయ్య **స్వాధీనతా తేది : 18.02.2025** | 22.11.2024 & రూ.9,59,149/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల నూటా నలభై తొమ్మిది మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గంగాధర రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం, కమాన్‌పూర్ గ్రామం వద్దగల 217.00 చ.గ.లు లేదా 181.43 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం భూమిలో 657.94 చ.అ.ల విస్తీర్ణం గల ప్లింత్ ఏరియా కలిగియుండి ఇం.నెం.2-92/7 గల ఆర్‌సిసి ఇల్లు మరియు భూమి యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** తోడేటి అంజయ్య ఇల్లు, ఇం.నెం.2-92/8, **పడమర:** తోడేటి మల్లయ్య ఇల్లు, ఇం.నెం.2-92/6, **ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కంపెల్లి రాజయ్య వ్యవసాయ భూమి. | |
| **APWGLSDPHA000000023.** 1. శ్రీ. శిలాసాగరం రమేష్, 2. శ్రీమతి. శిలాసాగరం అరుణ **స్వాధీనతా తేది : 15.02.2025** | 20.11.2024 & రూ.9,87,666/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల అరవై ఆరు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అంబర్‌పేట వద్దగల శ్రీశైలేశ్వరా రెసిడెన్సీగా పిలువబడే ఎంసిహెచ్ నెం.2-2-231 & 232 గల ఆవరణలో 536 చ.గ.లలో 31 చ.గ.లు విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 100 చ.అ.ల కారు పార్కింగ్ మరియు కామన్ ఏరియాలతో కలిపి 867 చ.అ.ల విస్తీర్ణం, మొదటి అంతస్తులో జిహెచ్ఎంసి నెం.2-2-231 & 232/203 (పిటిఐఎన్ నెం.1090208446) గల నివాస ఫ్లాట్ నెం. ఎఫ్-203 యావత్తు. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** గంద్ర రాజలింగం యొక్క ఇం.నెం.4-3-133/1, **ఉత్తరం:** 24'-00" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల యొక్క ఇం.నెం.4-3-129. | |
| **APWGLSDPHA000000144.** 1. శ్రీ. పోతరాజు ముకుందం, 2. శ్రీమతి. పోతరాజు రేణుక **స్వాధీనతా తేది : 18.02.2025** | 20.11.2024 & రూ.7,99,917/- (రూపాయలు ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేడు మాత్రమే) |
| **ఆస్తి షెడ్యూలు:** సిద్దిపేట (రూరల్) వద్ద సిద్దిపేట ఎస్ఆర్ఓ, జిల్లా, చిన్నకోడూరు గ్రామం మరియు మండలం వద్దగల ఆర్‌సిసి 540 చ.గ.లు మరియు 164 చ.గ.లు లేదా 137.12 చ.మీ.ల విస్తీర్ణం ఇం.నెం.1-00 (కొత్త), ఇం.నెం.13-59 (పాత) గల ఆర్‌సిసి మరియు భూమి యావత్తు. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** బబ్బూరు మల్లవ్వ భర్త. నర్సయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం:** బబ్బూరు మల్లవ్వ భర్త. నర్సయ్య ఖాళీ స్థలం, **దక్షిణం:** రోడ్డు. | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

ప్రదేశము : తెలంగాణ, తేది: 21.02.2025 సం/- అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి **భౌతికంగా** ప్రాయముగా **స్వాధీనము** చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతిక స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS035EEL2322067, 2(ఎ) 1 శ్రీ మహాలక్ష్మీ బిన్ని రైస్ మిల్ దాని ప్రొప్రైటర్ యాకంబ్ర చారి కాలకొండ, (బి) యాకంబ్ర చారి కలకొండ (సి) జ్యోతి కలకొండ **అందరి నివాసం :** ఇం.నం.5 65/1, పల్లారుగూడ సంగెం, మొండ్రాయి, వరంగల్, తెలంగాణ- 506331 మరియు 233/సి, పల్లారుగూడ సంగెం, మొండ్రాయి వరంగల్, తెలంగాణ- 506331 మరియు 234/ఎ/1, 5 65/1, పల్లారుగూడ సంగెం, మొండ్రాయి వరంగల్, తెలంగాణ- 506331 **మరియు** ఇం.నెం. 2 111/బి, మొండ్రాయి గ్రామం, సంగెం మండలం, వరంగల్, తెలంగాణ - 506331. | 4. తేది: 10-జూన్-2024 5. 03-జూన్-2024 నాటికి రూ. **8704841.17/-** (రూపాయలు ఎనభై ఏడు లక్షల నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఒక్కటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) తేది : **03-జూన్-2024** నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. **6. 17-నవంబర్- 2024** **7. 20 ఫిబ్రవరి 2025 నాటికి రూ. 9494601.88/-** (రూపాయలు తొంభై నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ఒకటి మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) | **ఆస్తి-1.** సబ్ రిజిస్ట్రార్ వరంగల్ యొక్క కేంద్రపాలిత అధికార పరిధిలోని జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ పరిధిలో వరంగల్, సంగెం మండలం, పల్లారుగూడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.234/ఎ/1లోని 1210 చ.గ.ల డోర్ నెం. 5-65/1 గల ఖాళీ ప్రదేశముతో రైస్ మిల్ ఆస్తి యావత్తు. సరిహద్దులు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3483/2019 ప్రకారం 1210 చ.గ.ల విస్తీర్ణమునకు సరిహద్దులు: తూర్పు: ర& భ రోడ్డు సంగెం నుండి చింతలపల్లి, పడమర: బుక్కా సమ్మయ్య యొక్క వ్యవసాయ భూమి, ఉత్తరం: బొంత ఈదయ్య యొక్క వ్యవసాయ భూమి, దక్షిణం: బుక్క సమ్మయ్య యొక్క వ్యవసాయ భూమి. అందులో అన్ని హక్కులు, భవనములు, కట్టడాలు మరియు అనుబంధ అనుభోగ హక్కులతో పాటు. **ఆస్తి-2.** రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ సబ్ జిల్లా వరంగల్ రూరల్ మరియు పల్లారుగూడ గ్రామపంచాయతీ బోర్డు పరిధిలోని వరంగల్ జిల్లా, సంగెం మండలం, పల్లార్గుడ గ్రామం వద్ద ఉన్న బ్లాక్ నెం.5, 1089 చ.గ.లు లేదా 910.51 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమి, సర్వే నెం.233/సిలోని ఖాళీ భూమి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2582/2023 ప్రకారం 1089 చ.గ.ల విస్తీర్ణమునకు సరిహద్దులు: తూర్పు: యజమానుల భూమి & 15'-0' వెడల్పు రోడ్డు, పడమర: కొమురయ్య భూమి, ఉత్తరం: బి.ఇద్దయ్య భూమి, దక్షిణం: సమ్మయ్య భూమి. | 9. రూ. 85,00,000/- (రూపాయలు ఎనభై ఐదు లక్షలు మాత్రమే) 10. రూ. 8,50,000/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై వేలు మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 22-మార్చి-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 21- మార్చి-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 10-మార్చి-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు https://bankauctions.in & https://protium.co.in/ దర్శించండి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.**

తేది: 21.02.2025, ప్రదేశము: వరంగల్, తెలంగాణ సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

# తహసీల్దారును వెంటనే నియమించాలి

**మంథని ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** మంథని మండలానికి వెంటనే తహసిల్దార్ ను నియమించాలని మంథని ఆర్డీవో కార్యాలయంలో సురేష్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ తహసిల్దార్ల బదిలీ ప్రక్రియలో భాగంగా మంథని తాహసిల్దార్ బదిలీపై వెళ్లారు. 20 రోజులు గడుస్తున్న మంథని కి తాసిల్దార్ రావటం లేదని తాసిల్దార్ లేకపోవడంతో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు రైతుల ధరణి సమస్యలు, కల్యాణ లక్ష్మి దరఖాస్తు విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహించే మంథని నియోజకవర్గ కేంద్రంలో తాసిల్దార్ లేకపోవడం విడ్డూరమని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మంథని కి పూర్తిస్థాయిలో తాసిల్దార్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి,ఇరుగురాల ప్రసాద్, ముత్యాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## సౌర విద్యుత్ పెరిగితేనే

# సమస్యకు పరిష్కారం!

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుతుపై అజమాయిషీ, ఆడిట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్ఛ్సేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్‌తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ `లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్ఛ్సేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్ఛ్సేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.

## 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం

# యాదిలో..



- **ఈ నెల 20 ...21 తేదీల్లో హైదరాబాదులో ఆర్ ఎస్ యు పూర్వ విద్యార్థుల సభలు...**
- **ప్రజాయుద్ధ ప్రస్థానంలో యుద్ధం సద్దుమణిగిందా... నిశ్శబ్ద యుద్ధమా..!.**
- **మూగబోయిన పెద్దపల్లి డివిజన్.**
- **నేలకొరిగిన నేతలు.. లొంగిన అధినాయకులు**
- **ఐదు పదుల చరిత్రకు ఆనవాళ్లు కొన్ని...**

నేల తల్లి విముక్తి కోసం ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తూ రైతుకూలీ రేట్ల నుండి దొరల పెత్తనాన్ని కూకటి వేళ్లతో పెకిలించి తెలంగాణ పల్లెల్లో వెలుగు బాటను వేసిన మావోయిస్టు పార్టీ (నాటి పీపుల్స్ వార్) ఐదు దశాబ్దాలుగా పెద్దపల్లి డివిజన్కు ఎన్నో గాయాలను మిగిల్చిపోయింది. ఎత్తిన జెండా దించకోయి.. అరుణ పతాకకు జేయ్ అంటూ ఎర్రెర్ర దారిలోన నాచంద్రన్న.. ఎత్తినావు ఎర్రజెండా... అంటూ గ్రామగ్రామాల, పల్లెపల్లెన పోటెత్తుకున్న పాట నేడు జీరబోయిన గొంతుతో సద్దుమణిగినట్లైంది... ఈ సమయంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20వ తేదీ 21వ తేదీ రెండు రోజులు ఆర్ఎస్యు ప్రస్థానం పేరిట ఆర్ఎస్యూ పూర్వ విద్యార్థుల సభలు జరగనున్నాయి ఈ సభకు పూర్వ ఆర్ఎస్యు విద్యార్థులంతా వెళ్ళనున్నారు.. అలాంటి ఆర్ఎస్యుకు పెద్దపల్లి డివిజన్ పెద్దదిక్కుగా నిలిచి తెందరికో విప్లవ పురుడును పోసిన సందర్భాలు ఉన్నాయి ఆ క్రమంలో కొన్ని చెదిరి పోని పాత గుర్తుల ప్రస్థానం..

ఉద్యమ ప్రస్థానానికి రాజకీయ పాఠాలను నేర్పిన రామగిరి భగుల్ల గుట్టలు, పాండవలంక తదితర విప్లవ లోగిల్లు అన్ని చిన్నబోయి ఉన్నాయి. చారు మజుందార్ పిలుపుమేరకు కొండపల్లి సత్యమూర్తి, ముక్కు సుబ్బారెడ్డిల కనుసన్నలలో పెద్దపల్లి మావోయిస్టు పార్టీకి ఊపిరిని ఊదినవారు బండ గణపతి(ముప్పాల లక్ష్మణావు), బయ్యపు దేవేంద్రరెడ్డి(దేవన్న), దగ్గురాజలింగు(సాగర్), మీసాల రాజిరెడ్డి, నల్ల ఆదిరెడ్డి లాంటి వారు మొదటిశ్రేణి నాయకులైతే వీరి ఆర్గనైజేషన్లో మల్లోజుల కోటేశ్వరావు, మల్లోజుల వేణుగోపాల్, రామయ్యపల్లె రమణారెడ్డి, తుంగాని రాజన్న, బుర్ర చిన్నన్న (మాధవ్), రామన్న, గూడెం ప్రసాద్, వడ్కాపూర్ చంద్రమౌళి, పుల్లూరి ప్రసాదావు , (చంద్రన్న), ఆవుల రాజమౌళి మొదలగు వారు ద్వితీయ శ్రేణి నాయకత్వంలో ఉండగా వీరికి అండగా బుర్ర రాజమల్లు, వేగోళపు రాజేందర్, రామోజుల శంకరయ్యపంతులు (సిద్దిపేట చంద్రన్న). బుర్ర సమ్మన్న(దేవన్న), వసంత, శివాజి తదితరులు మెరికల్లాంటి యువకులుగా కొరియర్ వ్యవస్థను బలోపేతం చేస్తూ జగిత్యాల జైత్రయాత్రకు ప్రాణంపోస్తూ ఉద్యమానికి ఊపిరి ఊదారు. ఈ క్రమంలో పెద్దపల్లి డివిజన్ నుండి మావోయిస్టు కార్యకలాపాలు రాష్ట్రంలో వరంగల్ తర్వాత ఇక్కడే అధికంగా ఉండేవి. రాష్ట్ర స్థాయి, కేంద్రస్థాయి నాయకులు సహితం ఈ డివిజన్ కు చెందిన వారే కావడం ఇక్కడ యుద్ధవాతావరణం నెలకొని ఉండేది. ఎందరో ఉద్యమకారులు ఎదురుకాల్పులకు ఒరిగిపోవడం, మరికొందరు బలహీనతతో ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడంతో ఇక్కడ ఉద్యమానికి గడ్డురోజుల ఏర్పడ్డాయి. దేవన్న నాయకత్వం నుంచి అరికిల్ల శంకర్(లింగన్న), దొమ్మటి అర్జయ్య (నాగరాజు), నిర్మలక్క. పద్మక్క మొదలగు నాయకులు విపత్కర పరిస్థితిలో ఎమర్జెన్సీని తలపించే ఇక్కడి అణిచివేత క్రమంలో ముందుకు నడిపించాయి. బోడగుండ సత్తయ్య(భూమన్న), రెడ్డిరాజుల రాజయ్య, దొమ్మటి అర్జయ్యలు లొంగిపోవడం, బయ్యపు సమ్మిరెడ్డి ఉద్యమాన్ని టార్గెట్ చేయడం. కత్తుల సమ్మయ్య, జడల నాగరాజులు ఉద్యమనేతల కుటుంబాలను టార్గెట్ చేయడం వెరసి ఇక్కడ నీలినీడలు నెలకొన్నాయి. కాగా పెద్దపల్లి డివిజన్లో అతిపెద్దదెబ్బ అయిన మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బుర్ర చిన్నన్న, కేంద్ర కమిటి సభ్యుడు గూడెం ప్రసాద్, ఐఐబి సెక్రటరీ వడ్కాపూర్ చంద్రమౌళి ల్లోజుల కోటేశ్వర్ రావ్ నేలకొరగడం ఈ డివిజన్ ను మరింత కుంగదీసింది. దీంతో ప్రస్తుతం ఈ ఉద్యమ ప్రస్థానంలో పెద్దపల్లి డివిజన్ నుండి కేవలం పుల్లూరి ప్రసాల్రావు, , వేణు, కంకణాల రాజిరెడ్డి, మొదలగు ఐదుగురు మాత్రమే ఉద్యమంలో కొనసాగుతున్నారు. ఈ నాలుగు వసంతాల మేఘ గర్జనలో పల్లెలు ఒక స్వేచ్ఛపూరితమైన వాతావరణాన్ని ఏర్పరచుకొని దాని ఫలితాలను ఆసరాగా చేసుకొనే తెలంగాణ నినాదానికి సైరన్ మోగించి ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఇంకా తమ కదలికలను కాపాడుకుంటూనే కదులుతున్నారు...



### ఆర్ఎస్‌యు పయనం

ఢిల్లీ కోటపై కాశాయజెండా ఎగరేస్తాడనుకున్న వాడే నేడు లాల్ జెండా ఎగరేసిండు

### ఆర్ఎస్ఎస్ నుంచి.. ఆర్ఎస్ యు దాకా...

మావోదళపతి గణపతికన్నా.. మల్లోజులే సీనియర్ జీవించి ఉంటే ఉత్తమ లాయర్ అయ్యేవాడు స్వాతంత్ర్య సమరయోధుని కడుపున పుట్టిన విప్లవ యోధుడు –నిరంతరం పుస్తక పఠనం అతని అభిరుచి మంత్రాలు ఉచ్చరించే నోటి నుంచే మావో ఆలోచనలను, జంగ్ పాటలను ఉచ్చ రించిన ఒక అరుణ తార అతడు. నేలతల్లి విముక్తి కోసం ఎత్తిన జెండా దించకోయి.. అరుణపతాకకు జై అంటూ పీడిత తాడిత జనం కోసం పిడికిలి బిగించి జంగ్ కు సై అంటూ ప్రజాయుద్ధ పోరులో అలుపెరుగని యుద్ధం చేసిన కరుడు గట్టిన మావోయిస్టు అతడు. భారత ప్రభుత్వాన్ని అందులో పశ్చిమబెంగాల్ను గడగడలాడించిన ఆ పులిబిడ్డ పెద్దపల్లి బిడ్డంటే ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక చర్చనీయాంశం అయ్యింది .. కిషన్ జీ, ప్రహ్లాద్ పేర్లతో పిలువబడే ఆతను ఎక్కడ ట్రిగ్గర్ పేలినా, ఎదురు కాల్పులు జరిగినా పశ్చిమబెంగాల్ లాల్ ఘడ్ పోరాటాలు ఏ రూపం దాల్చుకున్నా ఇక్కడ చర్చనీయాంశమై రాంజీ జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. గిరిజనులతో సహజీవనం గడుపుతూ గిరిజన భాషయే మాతృభాషగా మలుచుకొని రగల్ జెండా మైసీవాకట్.. మరక్ తుడుమ్ వాజ్యే.. అంటూ ఎప్పటికప్పుడు గిరిజనులను జాగృతం చేసిన గెరిల్లా పోరాట యోధుడతడు.

### * ఉద్యమాలకు ఊపిరిలూదిన పెద్దపల్లి

అన్నల సంచిలో విలువైన పుస్తకాలు కంజెర ... పాటల పుస్తకం... చేతిలో గొడ్డలి కామ వెనుక అనుసరిస్తున్న సంఘ సభ్యుల చేతుల్లో గుత్ప కర్రలు నక్సల్స్ ఉద్యమం పురుడుపోసుకున్న తొలినాళ్ళలో గ్రామాలలో కనిపించిన సాధారణ దృశ్యాలు, పెద్దపల్లి డివిజన్లో 1978 నుంచి 1981 వరకు మూడేళ్ళ పాటు రైతు కూలీ సంఘం, రాడికల్ యువ జన సంఘం చేపట్టిన కూలీ పోరాటాలు కూలీలకు రెండు పూటల తిండి పెట్టించాయి. పటేండ్ల దౌర్జన్యాలకు, దొరల దోపిడీకి నలిగిపోతున్న బడుగు జీవులకు అన్నల అందించిన ధైర్య సాహసాలు 'బాంచెన్ కాల్మొక్త అనే బానిసతనానికి విముక్తి కల్పించాయి. ఈ రోజు దేశంలోని ఒక వర్గానికి నిద్ర కరువు చేస్తుండడమే కాకుండా పోలీసు యంత్రాంగాని కంటే ఎంతో ముందుగా ఆధునాతన ఆయుధాలు ధరించిన సంచలనం రేపుతున్న కెర టంలో ఒక భాగం పెద్దపల్లి ప్రాంతంలో పెట్టిపెరిగింది. అయితే ఆ రోజుల్లో పెద్దపల్లి డివిజన్లోని ఏ గ్రామంలో చూసినా బావులు, వర్షాధార పంటలపై ఆధారపడిన వ్యవసాయం సాగేది. అది కూడా పటేండ్ల ఆధీనంలో ఉన్న భూములకు వందలాది కూలీకి వెళ్ళేవారు. 1978 వరకు ఒక మహిళకు 1.25 పైసలు రోజు కూలీ కాగా పురు షుడి రోజు కూలీ రెండు రూపాయలు మాత్రమే, పీపుల్స్వార్ నాయకత్వంలో పెద్దపల్లి డివిజన్లోని రామ గుండం, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, జూలపల్లి, ధర్మారం, వెల్గటూరు మండలాల్లో అన్ని గ్రామాలలో రైతుకూలీ సంఘాల యూనిట్లు ప్రారంభించి తొలుత కూలీ రేట్ల పెంపుదల పోరాటం తలపెట్టారు. పనుల బంద్ పెట్టించి దొరల, పటేండ్ల గ్రామ చావడిలకు రప్పించి కూలీ రేట్లు రెండు వందల శాతం ఒక్క హెచ్చరికతో పెరిగిపోయాయి. ఏడాది పాలేరుకు 500 ఉన్న జీతం ఒక్కసారి రెండు వేల రూపాయలకు చేరింది. ఈ పోరాట వార్త డివిజన్లోని పల్లెపల్లెకు పాకింది. ఇదే సమయంలో పెద్దపల్లిలో రాడికల్ విద్యార్థి సంఘం కార్యకలాపాలు మొదలయ్యాయి. పట్టణ ప్రాంతాలలో ఏర్పాటైన ఆర్ ఎస్ యు సభ్యులు గ్రామాలకు వెళ్ళి రైతుకూలీ, రాడికల్ విద్యార్థి, యువజన సంఘాల పోరాట లక్ష్యాలను, ఆశయాలను, సిద్ధాంతాలపై విస్తృత ప్రచారం చేస్తూ వాల్ రైటింగ్, జన నాట్యమండలి బృందాల ప్రచారంతో గ్రామాలు ఒక్కసారి ఎరుపెక్కిపోయాయి. డివిజన్లో వడుకా పూర్ షావుకార్ల ఇళ్ళపై దాడి చేసి భూస్వాములకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ, రాగినేడులో దొరల ఇళ్ళపై కరువు దాడి, కిడ్నాప్ సంఘటనలో రెండు వేల మంది రైతుకూలీ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఉదంతాలు రాష్ట్ర ప్రభుత్వంకు చేరాయి. అప్పుడు దీని వెనుక ఉన్న శక్తులపై దృష్టి మొదలైంది. జగిత్యాల జైత్ర యాత్ర మొద లుకొని పెద్దపల్లి కూలీల పోరాటం వరకు జరిగిన సంఘటనలపై సమీక్షించుకొని గ్రామాలపై పోలీసుల దృష్టి పడింది. అప్పటి నాయకులు కోటేశ్వరరావు. బయ్యపు దేవేంద్రరెడ్డి, వేణుగోపాల్రావు, దగ్గు రాయలింగులను పోలీసులు అరెస్టుకు ప్రయత్నిస్తుండగా పాలితంలో 1979లో రైతు కూలీ సంఘం భారీ ఎత్తున బహిరంగ సభఏర్పాటు చేసింది. ఈ సభలో నల్ల ఆదిరెడ్డి, కోటేశ్వరరావు ప్రసంగించి అక్కడే ఉన్న పోలీసుల కళ్ళుగప్పి పారిపో యారు. ఒక్క కూలీ రేట్ల పెంపుదల వల్లే పీడిత జనం బతుకు నూరు శాతం బాగుపడడం వల్ల యువత పాటలకు, పోరాటాలకు విపరీత ఆకర్షణకు గురై భూస్వాముల భూములను ఎర్ర జెండాలతో ఆక్రమించడం, గుట్ట లకు చెందిన కలపను తెచ్చుకోవడం ఆర్థిక పోరాటాలు నడుం బిగించింది. ఈ క్రమంలో సమస్య తీవ్రత అవు తోందని భావిస్తున్న తరుణంలో చాలా మంది దొరలు, పటేండ్లు పెద్దపల్లి లాడ్జిల్లో నిండిపోయారు. ఇంకొందరు కరీంనగర్ లాడ్జిలకు మకాం మార్చారు. పల్లెల్లో మొదలైన ఆలజడిని అణచిపెట్టేందుకు డివిజన్లోని పాలితం, దొంగతుర్తి, కుక్కల గూడూరు, జయ్యారం, చెగ్యాం, పాలకుర్తి, కాల్వశ్రీరాంపూర్, కూనారం, పెద్దరాతుపల్లి, మల్యాల, గూడెం, నుస్తులాపూర్, వడ్కాపూర్, కాచాపూర్, కొత్తూరు, కుమ్మరికుంట, కొలనూర్ ఇలా వరుసగా ఎక్కడ చూసినా పోలీసు క్యాంపులు కనిపించాయి. తెలుగు భాష తెలియని పోలీసులు స్థానిక సమస్యలను అర్థం చేసుకోలేని స్థితిలో జనంపై అనేక ఆకృత్యాలకు పాల్పడ్డారు. అనుమానితులను చితుకబాదిన సంఘటనలకు యువత భయపడి పీపుల్స్ వార్ నాయకత్వంను ఆశ్రయించగా పలువురిని దళాల్లో చేర్చుకున్నారు. అప్పటి వరకు సింగల్ సి ఒలతో నక్సల్ కార్యకలాపాలు సాగితే నిర్బంధం అమలు మొదలు కావడంతో దళాలు ఏర్పడ్డాయి.

ఈ నేపథ్యంలోనే 1989లో జిల్లాలో రెండవ ఎన్‌అంటర్ వనపర్తిలో జరిగింది ఇక్కడి నేల కొరిగిన నక్సల్ బయ్యపు దేవేందర్రెడ్డి అనుచరులుగా తిరిగిన 30 మంది యువకులు దళాల్లో చేరారు. ఏడాది విరామం తరు వాత 1985 నుంచి నాలుగు దళాలలో పెద్దపల్లి డివిజన్' వార్' కార్యకలాపాలు ఒకసారి ఊపందుకున్నాయి. పెద్దపల్లి ప్రాంతానికి సుదర్శన్ అలియాస్ దేవన్న, సుల్తానాబాద్ ఏరియాకు తుంగని రాజయ్యల నాయకత్వంలో రహస్యంగా రైతు కూలీ సంఘం ఏర్పాటు జరుపుతూనే గ్రామాల్లోని సమస్యలను, పంచాయతీలను ఇటు దొరల వద్దకు, అటు పోలీసు స్టేషన్కు వెళ్ళకుండ కట్టడి చేసి అన్ని తీర్పులు గ్రామ కమిటీలు చేస్తాయని ప్రకటించారు.

దీనితో గ్రామాలలో అంతర్గతంగ పీపుల్స్ వార్ పట్టు పెంచుకుంటుండగా 1986లో తుంగని రాజయ్య ఎన్కౌంటర్ సుల్తానాబాద్ పాత తాలూకాలో కొంతకాలం 'వార్' కార్యకలాపాలు ఆగిపోయాయి.. అదే సమయంలో దగ్గు రాయలింగు పర్యవేక్షణలో బోడగుంట సత్తయ్య పందిళ్ళ రాంరెడ్డి డివిజన్లో రెండు దళాలకు నాయకత్వం వహిస్తూ పార్టీని ముమ్మరం చేస్తున్న దశలో బొమ్మిరెడ్డిపల్లి వద్ద పోలీసులు కొత్తరకం ఎన్ కౌంటర్ చేశారు. ఇందులో మెరుగు శివయ్య పానుగంటి రాయలింగు అనే ఇరువురు 'వార్' సానుభూతి పరులు హతమైన వైనం పీపుల్స్ వారు కృన్ గదీసింది.ఇది ఇలా ఉండగా కొత్త దళాల ఏర్పాటుకు, మరొకొంత మంది సానుభూతి పరులు, మిలిటెంట్ల అజ్ఞాత వాసానికి దోహదపడింది. 1986 నవంబర్ 6న అప్పటి పెద్దపల్లి డి ఎస్. పి. బుచ్చిరెడ్డి హత్య అనంతరం తీవ్ర నిర్బంధం ఏర్పడింది. ఒక్కసారిగా వార్ కార్యకలాపాలపై పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. బుచ్చిరెడ్డి హత్యలో ప్రధాన పాత్ర పోషించిన ఉత్తర తెలంగాణ కార్యదర్శి దగ్గు రాయలింగు ఏడాదిన్నర తరువాత 1987 మే నెలలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందాడు. 1990 నుంచి పెద్దపల్లి డివిజన్లో క్రమక్రమంగా డివిజన్ దళాల సంఖ్య పెరిగింది. అప్పటి వరకు రెండు ఉన్న దళాలు ఐదుకు పెరిగాయి.

పీపుల్స్ వార్ చేపట్టిన ఆనాటి పోరాటాలు ఆ పార్టీకి. ఈ ప్రాంత ప్రజలకు తీపి, చేదు కలయికల జ్ఞాపకంగా మిగిలిందని చెప్పవచ్చు... ఈ క్రమంలో జరిగే 50 ఏళ్ల ఆర్ఎస్ యు ప్రస్థానంలో ఉద్యమ చరిత్రను నెమరు వేసుకోవడానికి బయలుదేరానున్నారు...

**- బుర్ర తిరుపతి**

# ద్వారంపూడిలో అతిపెద్ద ఆదియోగి విగ్రహం

### కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు

### శివరాత్రి రోజు ఆవిష్కరణ

రాజమండ్రి : తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహం ఏర్పాటయ్యింది. 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో ఉన్న ఆదియోగి విగ్రహ నమూనా ఆధారంగా అచ్చం అలాంటి విగ్రహాన్నే ద్వారపూడిలో ఏర్పాటు చేశారు. కోయంబత్తూరులో ఉన్న విగ్రహం 112 అడుగుల ఎత్తు, 82 అడుగుల వెడల్పులో ఉంటుంది. అదే నమూనాను బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తిగా సిమెంట్ తో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపేట మండలానికి చెందిన ఈ ద్వారపూడి.. రాజమహేంద్రవరం నుంచి 20 కిలోమీటర్లు, అనపర్తికి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.



# స్కూల్ హెడ్‌మాస్టర్ గది ముందు పసుపు.. కుంకుమ, నిమ్మకాయలు

### ఆందోళనకు గురైన విద్యార్థులు.. పోలీసులకు ఫిర్యాదు

కరీంనగర్ :

కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఎప్పటిలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే యథావిధిగా వచ్చారు. ఒక్కసారి స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి హెడ్ మాస్టర్ గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసి, ముగ్గు వేసిన దృశ్యం ఆ విద్యార్థుల్ని ఆందోళనకు గురిచేసింది. పక్కనే చెల్లాచెదురుగా పడి ఉన్న నిమ్మకాయలతో ఏం జరిగి ఉంటుందన్న విషయం ఆ పసి హృదయాలకు అర్థం కాలేదు. వెంటనే వారి గురువుల వద్దకు విషయాన్ని తీసుకెళ్లారు. అప్పుడప్పుడే బడికి చేరుకుంటున్న టీచర్లూ ఆ క్షుద్రపూజల ముగ్గులు చూసి అవాక్కయ్యారు. అసలు ఎవరు చేసుంటారు ఈ పని అన్నది ఇప్పుడు దుర్శేడ్ జెడ్పీ హైస్కూల్‌లో చర్చనీయాంశంగా మారింది. పిల్లలను ఎవరైనా టార్గెట్ చేసుకుని ఏవైనా క్షుద్ర ప్రయోగాలు చేసుంటారా లేక, బళ్లో గురువులంటే పడనివారి పనయ్యుంటుందా లేక, మధ్యాహ్నం మాత్రమే బిజీగా ఉంటూ రాత్రంతా కామ్‌గా ఉంటుందని ఈ బడిని తమ క్షుద్రపూజల కోసం ఎంచుకుని ఉంటారా.. ఇలా పలురకాల అనుమానాలకు ఆస్కారమిచ్చింది. స్కూల్ హెడ్మాస్టర్ స్థానిక కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ పని ఎవరు చేసి ఉంటారనే కోణంలో ఇప్పుడు విచారణ చేపట్టారు. కానీ, రేపట్నుంచీ పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రుల్లోనూ ఒకింత తెలియని ఆందోళనకు గురవుతన్నారు.

## HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE హెడ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600015.

### అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| Sr. NO. | ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు | |
|---|---|---|
| 1 | LAN: AP/HDB/HYDB/A000000420 & AP/HDB/ECIL/A000000118. 1. శ్రీ వెంకటేశం ఆలేశేరి 2. శ్రీమతి రేణుకా ఆలేశేరి<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.11.98.708/- (రూపాయలు పదకొండు లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల ఎనిమిది మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: నల్గొండ జిల్లా రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ చౌటుప్పల్, చౌటుప్పల్ గ్రామ పంచాయతీ పరిధి, చౌటుప్పల్ రెవెన్యూ మండలం, చౌటుప్పల్ గ్రామం, జెడ్.పి.హెచ్.ఎస్ నుండి శ్రీ రామ టెంపుల్ రెసిడెన్షియల్ జోన్ వరకు, సర్వే నెం.207 & 210 బ్లాక్ నెం.1(బి) లో వైశాల్యం 60 చదరపు గజాలు లేదా 50. 16 చదరపు మీటర్లు గల ప్లాట్ నెం.51 పడమర భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.48, దక్షిణం: 24' వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.51 తూర్పు భాగం, పశ్చిమం: ప్లాట్ నెం.52. | |
| 2 | LAN: AP/HDB/SRPT/A000000125. 1. శ్రీ రువ్వా వినోద్ 2. శ్రీమతి రువ్వా లావణ్య<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.13,86,293/- (రూపాయలు పదమూడు లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల తొంభై మూడు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా సూర్యాపేట రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్, సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని బి. మాదారం రెవెన్యూ గ్రామంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 321 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగిన సర్వే నెం.259లోని 96.15 చ.మీ.లకు సమానమైన లేదా 115.00 చ.గ.ల విస్తీర్ణముపై నిర్మించబడిన ఇంటి బయట ఇంటి నెం.1-2-270/103/జి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పెరుమల్ల నిర్మల ఓపెన్ ప్లేస్, సౌత్ : 25'-0' వెడల్పు రోడ్డు తూర్పు: సాజిదా బేగం ఇల్లు పశ్చిమం: 20'-0' వెడల్పు రోడ్డు. | |
| 3 | LAN: AP/HDB/SRPT/A000000029. 1. శ్రీ మద ఉషన్ 2. శ్రీమతి మద శిరీష<br>స్వాధీనత తేది:17/02/2025 | 16/11/2024 & Rs.6,53,944/- (రూపాయలు ఆరు లక్షల యాభై మూడు వేల తొమ్మిది వందల నలభై నాలుగు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట మునిసిపాలిటీ మరియు పట్టణం మరియు జిల్లా పరిధిలోని కృష్ణా టాకీస్ సమీపాన ఉన్న మొత్తం 115.00 చదరపు గజాలు 125.41 మీటర్లు విస్తీర్ణము కలిగిన నివాస జోన్‌లోని నెం.2-7-111/సి గల ఇంటి యావదాస్తి. ఉత్తరం: గుడిపాటి లక్ష్మీనారాయణ ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: ముత్తయ్య ఇల్లు, పశ్చిమం: ఎం. సర్వయ్య ఇల్లు. | |
| 4 | LAN: AP/HDB/SRPT/A000000100. 1. శ్రీమతి మిర్యాల రేణుక 2. శ్రీమతి మిర్యాల శ్రావణి 3. మిర్యాల నాగయ్య<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.5,56,068/- (రూపాయలు ఐదు లక్షల యాభై ఆరు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా నాగారం మండలం, డి. కొత్తపల్లి రెవెన్యూ గ్రామం, డి. కొత్తపల్లి గ్రామంలో 220.00 చదరపు అడుగుల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో ప్రణాళిక ప్రకారం మొత్తం వైశాల్యం 218.00 చదరపు గజాలు = 182.27 చదరపు మీటర్లు, కలిగిన భూమి, నెం. 5-21 గల నిర్మించబడిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పడిశాల సంజీవ ఓపెన్ ప్లేస్ దక్షిణం: 12'-0' అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పడిశాల రాములు ఇల్లు మరియు 9'-0' అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 12'-0' అడుగుల వెడల్పు రోడ్డు. | |
| 5 | LAN: AP/HDB/SRPT/A000000204. 1. శ్రీ తోట బోస్ 2. శ్రీమతి తోట లక్ష్మి<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.5,33,092/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై మూడు వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట, సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మునిసిపాలిటీ వద్ద ఉన్న 105.00 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం.8-57/26 గల ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రాములమ్మ ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎస్ రవి యొక్క ఓపెన్ ప్లేస్, తూర్పు : ఎస్ బిక్షమ్మ యొక్క ఓపెన్ ప్లేస్; పశ్చిమం: సి.సి. రోడ్. | |
| 6 | LAN: AP/HDB/SRPT/A000000112. 1. శ్రీ మేకల సైదులు 2. శ్రీమతి మేకల నీలమ్మ<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.19,41,923/- రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై మూడు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ సూర్యాపేట్ అధికార పరిధి క్రింద, సూర్యాపేట్ జిల్లా, సూర్యాపేట్ మున్సిపాలిటీలోని బి.మాదారం రెవెన్యూ గ్రామం పరిధిలో ఉన్న ఆర్ఆర్‌సి గ్రౌండ్ ఫ్లోర్‌లో 373.92 చ.అ.లు కలిగి ఉండి 62.42 చ.మీ.లకు సమానమైన 74.66 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 1-8-73/9/ఇ తో ఓపెన్ ప్లాట్‌లోని సర్వే నెం. 183/బి1/1/1 లోని గృహం యావదాస్తి. ఉత్తరం: 40'-0' వెడల్పు చింతల చెర్వు రోడ్, దక్షిణం: సుంకరి లింగయ్య ప్లాట్, తూర్పు : సుంకరి లింగయ్య ప్లాట్, పశ్చిమం: సుంకరి లింగయ్య ప్లాట్ | |
| 7 | LAN: AP/HDB/SRPT/A000000169. 1. శ్రీ గూడపూరి దిలీప్ 2. శ్రీమతి కల్లెట్లపల్లి సాహితీ<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.15.05.691/- (రూపాయలు పదిహేను లక్షల ఐదు వేల ఆరు వందల తొంభై ఒకటి మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట్, జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సూర్యాపేట్ జిల్లా, ఫనిగిరి గ్రామం మరియు నగరం మండలం వద్ద ఉన్న 1468.00 చ.అ.ల ఆర్‌సిసి స్లాబ్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో 234.00 చ.గ.లు 195.65 చ.మీ.ల ప్లాట్ ఏరియా ప్రకారం మొత్తం విస్తీర్ణముతో ప్రస్తుతమున్న రెవెన్యూ ఇంటి నెం. 2-26 గల గృహం యావదాస్తి. మొత్తం ఇంటి సరిహద్దులు: ఉత్తరం: జిపి సిసి రోడ్డు, దక్షిణం: సోమారపు సోమలక్ష్మి ఇల్లు, తూర్పు: కల్లెట్లపల్లి నర్సయ్య ఇల్లు, పశ్చిమం: కల్లెట్లపల్లి ఉప్పలయ్య స్థలం. | |
| 8 | LAN: AP/HDB/LBNG/A000000463. 1. శ్రీ గణేష్ ఎర్రా 2. శ్రీమతి సూర్యకళ ఎర్రా.<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.10.07.396/- (రూపాయలు పది లక్షల ఏడు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, గోకరం గ్రామం, గ్రామకంఠం వద్ద 242.00 చదరపు గజాల విస్తీర్ణం లేదా 202.31 చదరపు మీటర్లకు సమానం, ఇటుక గోడలు మరియు ఆర్.సి.సి. రూఫ్ ఏరియా 850.5 చదరపు అడుగులు (నిర్మిత ప్రాంతం మరియు బహిరంగ ప్రదేశంతో సహా) నివాస భవనం నం.4 126/1 (అసెస్‌మెంట్ నం.647) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎర్ర యెల్లయ్య ఇల్లు, దక్షిణం: ఎర్ర సత్తయ్య ఇల్లు, తూర్పు: సి.సి. రోడ్ పశ్చిమం: సి.సి. రోడ్. | |
| 9 | LAN: AP/HDB/SRPT/A000000186. 1. శ్రీ దేశగాని నవీన్ 2. శ్రీమతి దేశగాని భానుశ్రీ<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.9,28,715/- (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఏడు వందల పదిహేను మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, అనంతారం రెవెన్యూ గ్రామం మరియు తిరుమలగిరి మండలం & మునిసిపాలిటీ, అనంతారం రెవెన్యూ గ్రామం, సూర్యాపేట సబ్-రిజిస్ట్రార్ వద్ద ఉన్న విస్తీర్ణం 200.00 చదరపు గజాలతో ఇంటి నంబర్ 1-44 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి సిసి రోడ్ దక్షిణం: పి.నర్సయ్య వ్యవసాయ భూమి, తూర్పు : పి.నర్సయ్య ఓపెన్ ప్లేస్, పశ్చిమం: పి. నర్సయ్య ఇల్లు. | |
| 10 | LAN: AP/HDB/SRPT/A000000050. 1. శ్రీ వటం నాగరాజు 2. శ్రీమతి వటం నాగలక్ష్మి<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.7,94,490/- (రూపాయలు ఏడు లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల తొంభై మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మునిసిపాలిటీ పరిమితుల్లో, నల్గొండ జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో, సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్, తిరుమలగిరి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.464లో 125.41 చ.మీ.లకు సమానమైన 150.00 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సుంకరి జనార్దన్ స్థలం, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: చెన్నబోయిన కృష్ణ కుమార్ స్థలం, పశ్చిమం: సుంకరి జనార్ధన్ స్థలం. | |
| 11 | LAN: AP/HDB/SRPT/A000000219 1. శ్రీ ధరావత్ శంకర్ 2. శ్రీమతి ధరావత్ నాగమణి<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.7,71,414/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక వేల నాలుగు వందల పద్నాలుగు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట సూర్యాపేట జిల్లా, చివెమ్ల మండలం, బిబిగూడెం గ్రామంలో ఉన్న సర్వే నెం.220 లో 258.44 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నెం.2-45 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బి. హుస్సేన్ స్థలం, దక్షిణం : 20' అడుగుల రోడ్డు, తూర్పు: 26' అడుగుల రోడ్డు, పశ్చిమం: 8 అడుగుల రోడ్డు. | |
| 12 | LAN: AP/HDB/SRPT/A000000143. 1. శ్రీ కాసర్ల సోలన్ బాబు 2. శ్రీమతి కాసర్ల యేలెందర<br>స్వాధీనత తేది: 17/02/2025 | 16/11/2024 & Rs.6,15,696 /- (రూపాయలు ఆరు లక్షలు పదిహేను వేల ఆరు వందల తొంభై ఆరు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ మరియు సూర్యాపేట సబ్-రిజిస్ట్రార్, సూర్యాపేట జిల్లా మరియు తుంగతుర్తి మండలం, కర్విరాల కొత్తగూడెం రెవెన్యూ గ్రామంలో ఉన్న ఇంటి మొత్తం ప్లాట్ ఏరియా ప్రకారం మొత్తం వైశాల్యం 242.00 చదరపు గజాలు 202.34 చదరపు మీటర్లు నిర్మాణ ప్రాంతం విస్తీర్ణం 513.00 చదరపు అడుగుల ఆర్‌సిసి మరియు వైశాల్యం కలిగిన ప్రస్తుతమున్న రెవెన్యూ ఇంటి నెం.4-198 యావదాస్తి. మొత్తం ఇంటి సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయత్ & రోడ్, దక్షిణం: యెర్ర మల్లయ్య ఇల్లు, తూర్పు: మంగళిపెల్లి అయోధ్య ఇల్లు, పశ్చిమం: గ్రామపంచాయత్ & రోడ్. | |
| 13 | LAN: AP/HDB/TRKP/A000000019. 1. శ్రీ బిక్షపతి పల్లెరుగాయల 2. శ్రీ జయమ్మ పల్లెరుగాయల<br>స్వాధీనత తేది: 18/02/2025 | 29/10/2024 & Rs.8,03,160/- (రూపాయలు ఎనిమిది లక్షల మూడు వేల నూట అరవై మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ గ్రామం మరియు మునిసిపాలిటీ, మేడ్చల్ మండలం, కిష్టాపూర్ హామ్లెట్ గ్రామకంఠం లోపల ఉన్న 149.96 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన 14-250/23 ఇంటి నంబర్ భూమిపై నిర్మించబడింది ఆర్‌సిసి భవనం మొత్తం 650 చదరపు అడుగుల విస్తీర్ణం గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15'-0' వెడల్పు గల రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఓపెన్ ప్లేస్, తూర్పు: మంజుల ఇల్లు, పశ్చిమం: 15-0' వెడల్పు గల రోడ్డు. | |
| 14 | LAN: AP/HDB/MBNR/A000000920. 1. శ్రీ నర్సిములు ఎం 2. శ్రీమతి యాదమ్మ ఎం<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.7,75,687/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ఎనభై ఏడు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలో 1001.7 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి బిల్ట్‌అప్ వైశాల్యంతో 171.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నంబర్ 1-24 (అసెస్‌మెంట్ నం. 320553300024) యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: సందప్ప ఇల్లు దక్షిణం: కిష్టప్ప ఇల్లు తూర్పు: వసంత కుమారి ఇల్లు పశ్చిమం: సిసి రోడ్డు. | |
| 15 | LAN: AP/HDB/TRKP/A000000068 & CO/CPC/CPOF/A000003705. 1. శ్రీ జయ కుమార్ రామిశెట్టి 2. శ్రీమతి శివ నాగలక్ష్మి రామిశెట్టి<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs. 46,01,996/- రూపాయలు నలభై ఆరు లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల తొంభై ఆరు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామిర్‌పేట్ మండలం, తుంకుంట గ్రామం & మునిసిపాలిటీ వద్ద ఉన్న "ఎస్.కె. రెసిడెన్సీ" అని పిలువబడే కాంప్లెక్స్‌లోని మొత్తం 2136.22 చ.గ.ల విస్తీర్ణంలో 44.50 చదరపు గజాల అవిభాజ్య వాటా భూమితో, సర్వే నెం. 93లో భాగంగా ఉండి 1170.0 చదరపు అడుగుల (కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ ప్రాంతం 100 చదరపు అడుగులతో సహా) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 105 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ పశ్చిమం: ఖాళీ ప్రదేశం. భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు గల రోడ్డు, దక్షిణం: సర్వే నెం.93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి, తూర్పు: సర్వే నెం. 93 లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి, పశ్చిమం: సర్వే నెం.93లో మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి. | |
| 16 | LAN: AP/MHB/DVKD/A000000024 & CO/CPC/CPOF/A000004419. 1. శ్రీ సందీప్ కుమార్ రెడ్డి ఎస్ 2. శ్రీమతి హరిణి ఎల్లు 3. శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి ఎస్ 4. శ్రీమతి కళావతి<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.16,59,661/- (రూపాయలు పదహారు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల అరవై ఒకటి మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణం & మునిసిపాలిటీలోని బసవేశ్వర కాలనీలో 200.00 చదరపు గజాల విస్తీర్ణంలో, సర్వే నెం.40లో ప్లాట్ నెం. 87/ఎ, హౌస్ నెం. 4-202/1 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు ఉత్తరం: ప్లాట్ నెం.106 దక్షిణం: ప్లాట్ నెం.88 తూర్పు: 15 అడుగుల వెడల్పు గల రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం.88. నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణం & మునిసిపాలిటీలోని బసవేశ్వర కాలనీలో 200.00 చదరపు గజాల విస్తీర్ణంలో, సర్వే నెం.40లో ప్లాట్ నెం. 88/ఎ, హౌస్ నెం. 4-202/1 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు ఉత్తరం: ప్లాట్ నెం.107 దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు తూర్పు: ప్లాట్ నెం.87 పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు. | |
| 17 | LAN: AP/HDB/DMGD/A000000060. 1. శ్రీ నాగరాజు బొల్లేపల్లి 2. శ్రీమతి సునీత బలుగుల<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.12,28,612/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల పన్నెండు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం, అనాజిపురం గ్రామంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్ 338 చ.అ.లుతో హాల్, 2 పడక గదులు & ఎసిసి రూఫ్ 100 చ.అ.లతో ఒక గది కలిగిన విస్తీర్ణం 151 చదరపు గజాలు లేదా 126.236 చదరపు మీటర్లకు సమానమైన సర్వే నెం.15లోని ఇంటి నెం. 3-85 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 18 వెడల్పు రోడ్డు దక్షిణం: పొరుగువారి తూర్పు ప్లాట్: నోముల యాదయ్య ఇల్లు పశ్చిమం: 20' వెడల్పు రోడ్డు | |
| 18 | LAN: AP/HDB/MBNR/A000000670. 1. కృష్ణయ్య ఎడ్ల 2. జయమ్మ ఎడ్ల<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.9,98,412/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల పన్నెండు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధిలోని నారాయణపేట జిల్లా, కోస్గి మండలం, అమ్లికుంట గ్రామంలో ఉన్న 1299.3 చ.అ.ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.3-14/ఎ (అసెస్‌మెంట్ నెం.421) గల 273.00 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శేరి & ఎడ్ల అనంతయ్య ఇల్లు, దక్షిణం: శేరి & ఎడ్ల వెంకటయ్య ఇల్లు, తూర్పు: బోయిని చెన్నప్ప ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 10 అడుగుల రోడ్డు. | |
| 19 | LAN: AP/HDB/SCDB/A000000090. 1. శ్రీమతి లలిత కటకం 2. శ్రీ ఆకాశ్ కటకం<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.27,09,724/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల ఇరవై నాలుగు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట గ్రామంలో ఉన్న గ్రామకంఠం లోపల "రెడ్డి నిలయం" యొక్క 27.33 చదరపు గజాల (164 చదరపు గజాలలో) భూమితో కూడిన మరియు 750 చదరపు అడుగుల కట్టుబడి ప్రదేశముతో80. చదరపు అడుగుల కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నం. 201, (రెండవ అంతస్తులో) ఇంటి నం. 1-97/201, (పిటిఐఎన్ నం. 1266200348) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6' వెడల్పు కారిడార్: దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఫ్లాట్ నం. 202. | |
| 20 | LAN: AP/HDB/HYDB/A000000108 & AP/HDB/MYPR/A000000028. 1. శ్రీ వెంకటేశ్వర్ రావు యశ్వంత్ 2. శ్రీమతి జ్యోతి యశ్వంత్రావు గారి<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.11,69,437/- (రూపాయలు పదకొండు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఏడు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: మేడ్చల్ (మల్కాజ్‌గిరి) జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ వద్ద ఉన్న "అంజన్నాద్రి నగర్ ఎక్స్‌టెంట్"లోని సర్వే నెం.లు 505, 506, 518, 520, 521, 522 & 523లో 125.0 చదరపు అడుగుల లేదా 104.5 చదరపు మీటర్లు, (ప్లింత్ ఏరియా 1100.0 చదరపు అడుగులు, గౌండ్ ఫ్లోర్‌లోని ఆర్‌సిసితో సహా) ప్లాట్ నెం.10 గల సెమీ-ఫినిష్ రెసిడెన్షియల్ ఇండిపెండెంట్ గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.11 దక్షిణం: ప్లాట్ నెం.09 తూర్పు: ప్లాట్ నెం.05 పశ్చిమం: 30 వెడల్పు రోడ్. | |
| 21 | LAN: AP/HDB/JDMT/A000000051. 1. శ్రీ సుధాకర్ నల్లతీఘల 2. శ్రీ రాధిక నల్లతీఘల<br>స్వాధీనత తేది: 18/02/2025 | 16/11/2024 & Rs.9,67,100/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై ఏడు వేల ఒక వంద మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మల్లంపేట గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలోని గ్రామకంఠం వద్ద ఉన్న 300.0 చదరపు అడుగుల ఎసిసి ప్లింత్ ఏరియాతో 80.0 చదరపు గజాలు లేదా 66.88 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమి, ఇంటి నెం.4-90/డబ్ల్యుఎస్/385 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు గల రోడ్డు దక్షిణం: ఇంటి నెం.4-90/డబ్ల్యుఎస్/375 తూర్పు: పొరుగువారి ఇల్లు పడమర: ఇంటి నెం.4-90/డబ్ల్యుఎస్/286 | |
| 22 | LAN: AP/HDB/MBNR/A000000461. 1. శ్రీ మౌనిక ఉప్పల 2. శ్రీమతి నాగన్న ఉప్పల<br>స్వాధీనత తేది: 19/02/2025 | 16/11/2024 & Rs.9,86,622/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మాత్రమే) |
| | ఆస్తి షెడ్యూల్: నాగర్ కర్నూల్ మునిసిపాలిటీ మరియు నాగర్ కర్నూల్ జిల్లా మండల్ లోని హౌసింగ్ బోర్డ్ బిసి కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 314, 315, 353/2లోని 110 చదరపు గజాల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 424 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు గల రోడ్డు దక్షిణం: ముస్లిం ఇల్లు, తూర్పు : వడ్ల పద్మ ఇల్లు, పశ్చిమం: వెంకటయ్య ఇల్లు | |

తేదీ: 21/02/2025
ప్రదేశం: తెలంగాణ

సం/- అధీకృత అధికారి
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

## రికవరీ శాఖ

10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004.
Ph: 8004265659, E-mail: assetrecovery.telangana@bankofindia.co.in

### SARFAESI యాక్ట్, 2002 & అందులో పేర్కొన్న రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో పేర్కొన్న రూల్స్ క్రింద అధికారాలను వినియోగించుకొని, సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి దిగువ పేర్కొన్న స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు / హామీదారుల నుండి బ్యాంక్ వారికి రావల్సిన బకాయిల వసూలు కొరకు "ఎక్కడ ఎలా ఉంది అక్కడ అలా ఉంది" మరియు "ఏది ఎలా ఉంది అది అలా ఉంది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా అమ్మబడునని తెలియజేయడమైనది. [illegible]

**అమ్మకం తేది మరియు సమయం: 10-03-2025న సమయం: ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు.**
**(అమ్మకం పూర్తి అయ్యేంతవరకు ఐదుసార్ల పొడిగింపులతో)**

| క్ర.సం | రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు రావల్సిన బకాయి మొత్తములు |
|---|---|
| 1 | బ్రాంచ్: బంజారా హిల్స్:- రుణగ్రహీతలు మరియు హామీదారులు: 1. శ్రీ మహేశ్ పల్లపు, ఇంటి నెం.2-28/8, కోపటి కొండాపూర్ గ్రామం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ-505450. మరియు: ఫ్లాట్ నెం. 101, మొదటి అంతస్తు, సంజన ఇంటర్ లేకెన్, బ్లాక్-5, సర్వే నెం.8, 8/ఎ & 8/బి, దూలపల్లి గ్రామం, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500014. బకాయి మొత్తం: రూ.16,85,002.82 + 30.04.2023 నుండి నెలవారీ వాయిదాల వంతున వర్తించే వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. డిమాండ్ నోటీసు తేదీ: 01.06.2023, స్వాధీనత నోటీసు తేదీ: 17-10-2023 |
| | స్థిరాస్తి యొక్క వివరణ: తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, దూలపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.8, 8/ఎ & 8/బి లలోని కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ [illegible] 956 చ.అ.లు సూపర్ బిల్టప్ ఏరియాతో 38.407 చ.అ.లు (768.15 చ.గ.లలోని) విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో బ్లాక్-5, "సంజన ఇంటర్ లేకెన్", (మొదటి అంతస్తు)లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.101 యావదాస్తి. సరిహద్దులు: [illegible] డాక్యుమెంట్ నెం. & తేదీ: 13920/2018 తేదీ 16.10.2018. ఎస్ఆర్ఓ పేరు: మేడ్చల్ మల్కాజ్‌గిరి. ఆస్తి ఐడి: BKID000863900007 గూగుల్ పిన్: 17.551557, 78.469609. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 32,57,000/-, బయానా: రూ. 3,25,700/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-** |
| 2 | బ్రాంచ్: దిల్‌సుఖ్‌నగర్:- రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ దిండిగల సుధాకర్, తండ్రి డి.సత్తయ్య, 1-7-659/7/1/బి, రామ్‌నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500060. మరియు: డి.నెం. 5-30/3, ప్లాట్ నెం.20, సర్వే నెం.430, గంధం వారిగూడెం గ్రామం, నల్గొండ టౌన్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508004. [illegible] బకాయి మొత్తం: రూ.1,02,18,837/- + నెలవారీ వాయిదాల వంతున సాలుకు 9.55% వంతున 28-10-2023 నుండి ఛార్జ్ చేయని వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. డిమాండ్ నోటీసు తేదీ: 30-10-2023, స్వాధీనత నోటీసు తేదీ: 05-01-2024. |
| | స్థిరాస్తి యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు సబ్ జిల్లా నల్గొండ అధికార పరిధి క్రింద నల్గొండ సిటీ మున్సిపాలిటీ పరిధిలోని నల్గొండ జిల్లా, నల్గొండ టౌన్, గందం వారిగూడెం గ్రామం వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 1656.00 చ.అ.లు. కలిగి ఉండి, 322.22 చ.గజాలు (లేదా 277.76 చ.మీ.లు) విస్తీర్ణము సర్వే నెం.20లోని ప్లాట్ నెం.20లో డి.నెం: 5-30/3 గల నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాట్లు, తూర్పు: ఎన్. మణెమ్మ ప్లాట్, పడమర: 20' వెడల్పు రోడ్డు, డాక్యుమెంట్ నెం. & తేదీ: 14500/2020 తేదీ 17.08.2020, ఎస్ఆర్ఓ పేరు: నల్గొండ. ఆస్తి ఐడి: BKID000864300002 గూగుల్ పిన్: 17.032809, 79.293258. |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 79,45,000/-, బయానా: రూ. 7,94,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 3 | బ్రాంచ్: హబ్సిగూడ:- రుణగ్రహీతలు మరియు హామీదారులు:- ఖలాద్ మహమ్మద్, నివాసం: ఇంటి నెం.9-8-110/సి/17, ఛంకోట, చోటా బజార్, గోల్కొండ, హైదరాబాద్-500008. మరియు : నివాసం: ఇంటి నెం.9-10-66, బడా బజార్ రోడ్, నీమ్ బౌలి, బంజారా దర్వాజా, గోల్కొండ కోట, హైదరాబాద్- 500008. శ్రీ తహీసన్ మొహమ్మద్, నివాసం: ఇంటి నెం.9-8-110/సి/17, ఛంకోట, అహ్మద్ సర్వీసింగ్ సెంటర్, గోల్కొండ కోట, గోల్కొండ, హైదరాబాద్-500008. బకాయి మొత్తం: రూ.50,91,751.76 + 30-04-2023 నుండి నెలవారీ వాయిదాల వంతున వర్తించే ఆర్ఓఐ ప్రకారం లెక్కించని వడ్డీ, వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. డిమాండ్ నోటీసు తేదీ: 03-05-2023, స్వాధీనం నోటీసు తీసుకున్న తేదీ: 10-08-2023 |
| | స్థిరాస్తి యొక్క వివరణ: శ్రీ మహమ్మద్ ఖలాద్ పేరున ఉండి హైదరాబాద్, గోల్కొండ ఫోర్ట్, బంజారి దర్వాజ, నీమ్ బౌలి వద్ద ఉన్న 108 చ.గ.లు లేదా 90.28 చదరపు మీటర్లు విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 9-10-66 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అజీజ్ మియాన్ ఇంటి నెం.9-10-67, దక్షిణం: ఇల్లు నెం.9-10-65, తూర్పు: రోడ్డు, పడమర: అజీజ్ మియాన్ ఇంటి నెం.9-10-67. సేల్ డీడ్ డాక్యుమెంట్. నం: 3678/2019 తేదీ: 12.06.2019, ఎస్ఆర్ఓ: గోల్కొండ ఎంఓడి డాక్యుమెంట్ నెం. 290/2020 తేదీ 19.11.2019, ఎస్ఆర్ఓ: గోల్కొండ ఆస్తి ఐడి: BKID000571700003 గూగుల్ కోఆర్డినేట్స్: 17.390750, 78.400583 |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 41,65,000/-, బయానా: రూ. 4,16,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 4 | బ్రాంచ్: అమీర్‌పేట్:- రుణగ్రహీతలు మరియు హామీదారులు: శ్రీమతి పొత్తూరి రాధిక (రుణగ్రహీత), శ్రీ రాజశేఖర్ చరిపల్లి (సహ-రుణగ్రహీత), రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.306, ఎం.నెం.4-7-10/IV/306, శాంతి గార్డెన్స్ (బ్లాక్ IV), నాచారం గ్రామం, విశ్వకర్మ నగర్, ఉప్పల్ మండలం, కాప్రా మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా. చెల్లించాల్సిన మొత్తం: రూ.7,21,342.31 + 28-06-2024 నుండి నెలవారీ వాయిదాల వంతున సాలీన 8.95% వంతున వడ్డీ మరియు 2% వంతున జరిమానా వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు మొదలైనవి. డిమాండ్ నోటీసు తేదీ: 29-06-2024, స్వాధీనం నోటీసు తీసుకున్న తేదీ: 30-08-2024. |
| | స్థిరాస్తి యొక్క వివరణ: శ్రీమతి రాధిక పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, విశ్వకర్మ నగర్, నాచారం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.176లోని 2000.00 చ.గ.లలో 40.00 చ.గ.ల విస్తీర్ణము గల అవిభాజ్య వాటాతో పాటు ఓపెన్ ఏరియా మరియు హాల్, కిచెన్, డైనింగ్-డ్రాయింగ్, రెండు పడక గదులు కలిగిన 1160 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) "శాంతి గార్డెన్స్" (బ్లాక్ 4)లోని రెండవ అంతస్తులో ఎం.నెం.4-7-10/IV/306 లో నివాస ఫ్లాట్ నం.306 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. డాక్యుమెంట్ నెం.11797/2012 & తేదీ: 28-11-2012, ఎస్ఆర్ఓ పేరు: ఉప్పల్ ఆస్తి ఐడి: BKID000862900004 గూగుల్ కోఆర్డినేట్స్: 17.424972, 78.553028 |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 44,28,000/-, బయానా: రూ. 4,42,800/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |
| 5 | బ్రాంచ్: సైనిక్‌పురి:- రుణగ్రహీతలు మరియు హామీదారులు:- శ్రీ పన్నాల చంద్ర శేఖర్ తండ్రి శ్రీ రామ కృష్ణ పి, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103. శ్రీమతి జోయిటా శేఖర్ పన్నాల, భర్త శ్రీ పి.చంద్ర శేఖర్, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103. మెస్సర్స్ స్టైల్ మంత్ర బ్రైడల్ స్టూడియో (ప్రొప్రైటర్ శ్రీమతి జోయిటా శేఖర్ పన్నాల, ఫ్లాట్ నెం.281, శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్- 500103. శ్రీమతి జోయితా శేఖర్ పన్నాల, భర్త శ్రీ పి.చంద్ర శేఖర్, ఫ్లాట్ నెం.281 , శివ నగర్, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103 మెస్సర్స్ స్టైల్ మంత్రం బ్రైడల్ స్టూడియో ఖాతాకు హామీదారు, శ్రీ పన్నాల చంద్ర శేఖర్, తండ్రి శ్రీ రామ కృష్ణ పి, ఫ్లాట్ నెం.281, భారత్ పెట్రోలియం వెనుక, కాప్రా, సికింద్రాబాద్-500103. బకాయి మొత్తం: రూ.60,04,017.55 + 08.10.2023 నుండి నెలవారీ వాయిదాల వంతున 10.00% వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు మొదలైన వాటితో కలిపి. డిమాండ్ నోటీసు తేదీ: 15-11-2023, స్వాధీనం నోటీసు తీసుకున్న తేదీ: 30-04-2024 |
| | స్థిరాస్తి వివరణ: తెలంగాణ- 500062, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి, కాప్రా గ్రామం, మండలం & సర్కిల్, వంపుగూడ, దమ్మాయిగూడ చౌరస్తా సమీపాన శివనగర్ వద్ద ఉన్న సర్వే నెం.160లోని ప్లాట్ నెం. 281లో నిర్మించబడి ఉండి గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులలో ప్రస్తుతమున్న మరియు నివాస భూమి & భవనము యావదాస్తి. భూమి విస్తీర్ణం 210.89 చ.గజాలు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది, అసలు భూభాగం 222.0 చ.గ.ల భూమి నుండి 11.11 చ.గ.ల రోడ్డు ప్రభావిత ప్రాంతాన్ని విడిచిపెట్టిన తర్వాత ఆస్తి స్వీయ-ఆక్రమణకి లోబడి ఉంది. ఇది బాగా అభివృద్ధి చెందిన నివాస ప్రాంతంలో ఉంది, ఇక్కడ అన్ని పౌర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇది సాకేత్, దమ్మాయిగూడ ప్రధాన రహదారి నుండి 150 మీటర్ల లోపలి భాగంలో, భారత్ పెట్రోల్ బంక్ వెనుక ఉంది. ఉత్తరం: ప్లాట్ నెం.280, దక్షిణం: ప్లాట్ నెం.282, తూర్పు: 25' వెడల్పు రోడ్డు. పడమర: ప్లాట్ నెం.285. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2923/2015 తేదీ 12.08.2015, సబ్ రిజిస్ట్రార్ కాప్రా, డాక్యుమెంట్ నెం.3334/2015 తేదీ 31-08-2015 ప్రకారం చేసిన ఎంఓడి సబ్ రిజిస్ట్రార్ కాప్రా డాక్యుమెంట్ నెం.5780/2016 తేదీ 07-12-2016 ప్రకారం ఎంఓడి పొడిగింపు సబ్ రిజిస్ట్రార్ కాప్రా డాక్యుమెంట్ నెం. 7349/2018 తేదీ 29-12-2018 ప్రకారం ఎంఓడి పొడిగింపు సబ్ రిజిస్ట్రార్ కాప్రా ఆస్తి ఐడి: BKID000566400001 గూగుల్ పిన్: 17.501416,78.586327 |
| | **స్వాధీనత రకము: లాంఛనప్రాయముగా, రిజర్వు ధర: రూ. 1,38,84,000/-, బయానా: రూ.13,88,400/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 1,25,000/-** |

**నియమ నిబంధనలు:** 1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.comను దర్శించండి. 2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా 10-03-2025న ఉ.11.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (అమ్మకం పూర్తి అయ్యేంతవరకు ప్రతి పది నిమిషాల అపరిమిత పొడిగింపుతో) ఇ-వేలం ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించబడును. 3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి **బ్యాంక్ వ్యాలెట్‌కు** డిపాజిట్ చేయబడును. 4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడెంత నగదు కలిగియుండవలెను. 5) కాగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనెందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను. 6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. 7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. 8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి. 9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 10) వేలం కొనుగోలుదారు ఇతర చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు & ఏవేని వర్తించు స్టాంప్ డ్యూటీ చార్జీలతో కలుపుకొని టిడిఎస్‌ను భరించవలెను.

**గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.**

తేది: 20-02-2025, ప్రదేశము : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా


## మైసిగండి మైసమ్మకు ప్రత్యేక పూజలు

మహేశ్వరం, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) : మైసిగండి మైసమ్మ అమ్మవారికి మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, శ్రీకాంత్ గౌడ్ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైసిగండి మైసమ్మ దేవాలయం సమీపంలో గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ధన్నారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ అమ్రు నాయక్,జరుప్ల భీమ్ నాయక్,జరుప్ల రవి నాయక్,డాన్ శ్రీను,శంకర్ నాయక్,సత్యం గౌడ్,బీచు నాయక్,సత్యం గౌడ్,శ్రీశైలం, రజినీకాంత్, అనిల్ రెడ్డి, బిట్ల నవకాంత్, బన్సీలాల్ నాయక్, భక్తులు రామావత్



జ్యోతి, అభిమానులు కుటుంబ సభ్యులు పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ దేశంలోనే టాప్

- లక్షకుపైగా మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు
- గాంధీ భవన్ లో సంబరాల్లో మహిళా మణులు
- పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్

చేవెళ్ల ఫిబ్రవరి20(నినాదం న్యూస్) : తెలంగాణ రాష మహిళా కాంగ్రెస్ (కాంగ్రెస్ ఉమెన్స్ వింగ్) సంచలనం సృష్టించిందని, రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు లక్షకు పైగా రావడం,దేశంలోనే సభ్యత్వాల్లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మొదటి స్థానంలో నిలిచిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గురువారం గాంధీభవన్‌లో



మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలోసంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే సభ్యత్వాల్లో అగ్రగామిగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందని తెలిపారు.ఇది విజయం సభ్యత్వాలలో పాల్గొన్న ప్రతి ఒక్క చెల్లెల విజయమని తెలిపారు.ఈ మెంబర్షిప్ వెనుక అందరి కష్టం ఉందన్నారు. నేడు అన్ని రాష్ట్రాల కంటే పై స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలబడిందని హర్షం వ్యక్తం చేశారు. ఇక లక్ష సభ్యత్వాలు దాటిన సంద ర్భంగా సంబరాలు అంబ రాన్ని అంటే విధంగా బ్యాండ్ టపాకులతో ఆటపాటలతో పెద్ద ఎత్తున గాంధీభవన్‌లో అన్ని జిల్లాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) : హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన యాకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా సివిల్ సప్లై అధికారిని డి. దీప్తి, మలక్ పేట్, యాకుత్ పురా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారులు సురేందర్, ఏ. నర్సింగ్ రాజ్, యాకుత్ పురా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోట్ల లడ్డు, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్టు సింగ్, ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి రామావత్ థావుర్య నాయక్ లు తో కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, వైస్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై అధికారులకు (డి సి ఎస్ ఓ) గిరిజన సోదరులు మర్యాదపూర్వకం కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన జాతి సంస్కృతి ఆర్థిక అభివృద్ధి కోసం సేవాలాల్ మహారాజ్ ఐక్యత కృషి రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని కొనియాడారు. సేవాలాల్ జయంతి వేడుకలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. రామకోటి నాయక్, జె. దాసు నాయక్, గేమ్యా నాయక్, వి. పాండు నాయక్, వి. జవహర్ లాల్ నాయక్, యాదయ్య గుప్త, కే. శ్రీనివాస్, ఎస్.వినోద్, గోపాల్, వి. పరమేష్, కిరణ్ కుమార్, ఈశ్వర్, మహేశ్వర్, బాబు, శివ, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న గుత్తా వెంకటేశ్వర్లు



**ఖమ్మం, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** గత 8 సంవత్సరాలుగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేస్తూ చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న గుత్తా.వెంకటేశ్వర్లు. ఖమ్మం నియోజవర్గం రఘునాథపాలెం మండలం, చిమ్మపూడి గ్రామం లో ఇటీవలే స్వర్గస్తులైన ఎస్.కె జెన్నీ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీలు బియ్యంని ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తావెంకటేశ్వర్లు అందించారు. ఈ కార్యక్రమంలో జెన్నీ కుటుంబ సభ్యులు, గ్రామ మాజీ వార్డ్ నెంబర్లు మద్దుల నాగేశ్వరరావు , కాలింగి వీరబాబు , గ్రామస్తులు , సచ్చు. వీరబాబు గారు.. %ంని% రహిమాన్, జానీ , గుండ్ల .ముత్తయ్య పాల్గొనడం జరిగింది ఎటువంటి కార్యక్రమానికైనా ముందుండే గుత్తా.వెంకటేశ్వర్లు ని చిమ్మపూడి గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

# ఏసీబీ వలలో అవినీతి చేప

- పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ



**మణుగూరు ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** పత్తి రైతు నుంచి లంచం తీసుకుంటున్న వ్యవసాయ అధికారి నీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ అశ్వాపురం మండలంలో గురువారం చోటు చేసుకుంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం. అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామంలో ఓ పత్తి రైతు అమ్ముకునేందుకు కూపన్ల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించగా, వ్యవసాయ అధికారి సాయి శాంతన్ కుమార్ 30000 వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేయడంతో. ఆ రైతు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో వారి బృందం అవినీతి అధికారిని వలపన్ని పట్టుకున్నారు. రైతు దగ్గర నుంచి 30 వేల రూపాయలు లంచంగా తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖకు దొరికినట్లు డిఎస్పి వై రమేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. చట్ట ప్రకారం ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏ శాఖలో కూడా అవినీతి జరిగిన అక్రమాలు జరిగిన మాకు సమా చారం అందించాలని బాధితులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ అవినీ తికి పాల్పడే అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# స్నేహ సొసైటీలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** ఒకరికి ఒకరు సహకరించుకొని ముందుకు సాగినప్పుడే అందరికీ సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సేవా తాత్పర్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కుల మత లింగ దివ్యాంగ తారతమ్యాలు లేకుండా అందరికీ సమన్యాయం జరగడమే సామాజిక న్యాయమని వారు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, బివి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం డెన్మార్క్ లో 1995లో చర్చించడం జరిగిందన్నారు. అలాగే 2005 నవంబర్ 26న మరల చర్చించడం జరగగా 2009 ఫిబ్రవరి 20వ తేదీ సామాజిక న్యాయం అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. సామాజిక న్యాయం అనేది ఒకరితో సాధ్యమయ్యేది కాదని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఎదుటి వారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే సామాజిక న్యాయం అనేది జరుగుతుందని తెలిపారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అనేది చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత తరుణంలో ఆసుపత్రికి హెల్త్ ఆర్థిక ఇబ్బందులు తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ గొప్ప ఆలోచన చేసి నీరామయ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఎంతో పిల్లలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. దివ్యాంగ పిల్లలుగా జన్మించడానికి చాలా రకాల కారణాలు మన చేతులారా మనమే చేసుకోవడం జరుగుతుందన్నారు. అనవసర మత్తు పదార్థాలు ఇలాంటి తీసుకోవడం, అలాగే ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఉచితంగా అందించే పౌష్టికాహారం తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల బుద్ధిమాంద్యం మరియు మానసిక ఇతరత్రా వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయమూర్తి పద్మావతి, డాక్టర్ ఆకుల విశాల్, నారాయణరెడ్డి రమణారెడ్డి,తాటి వీరేశం, జీవన్ రావు, బాబా గౌడ్, విగ్నేష్ తదితరులను స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెక్కల రామక్క జాతర భక్తులకు
# ఆటో ఉచిత ప్రయాణం

- ఆదర్శంగా నిలుస్తున్న ఆటో డ్రైవర్ కీసరి లాలు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరి పని వారిదే సొంత వారిని సైతం పట్టించుకునే సమయం లేని ఈ సమాజంలో పక్క వారి గురించి ఆలోచించే తీరిక రెండు లేవు ఇలాంటి పరిస్థితుల్లో మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు రెక్కల రామక్క దేవుడి జాతర సందర్భంగా కీసరి లాలు ఆటోడ్రైవర్ రెండు రోజుల నుంచి భక్తులకు ఆటోలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించారు. తదనంతరం కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క ఆలయ నిర్వహన కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వనం నుంచి జనంలోకి వనదేవతలు

- కోరిన కోర్కెలు తీర్చే దేవత రెక్కల రామక్క
- గద్దెలపై కొలువుతీరిన వనదేవతలు
- మూడో రోజు వైభవంగా రెక్కల రామక్క జాతర
- దేవత మూర్తులను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు
- డోలు వాయిద్యాలతో మార్మోగిన పెద్దూరు







**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని కొమరం వంశికుల ఇలవేల్పు అయిన శ్రీ రెక్కల రామక్క జాతర మూడో రోజు వన దేవతలు వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం భక్తుల కోరెక్కలు తీర్చేందుకు వన దేవతలు వనం నుంచి జనంలోకి వచ్చారు. బుధవారం రెక్కల రామక్క దేవతను వేల్పులొద్ది గుట్ట నుంచి గుడికి చేర్చగా.. గురువారం పాండవుల గుట్ట నుంచి వన దేవతలను (పసుపు, కుంకుమ, భరణి) ని ఆలయ పూజారులు కొమరం కనకయ్య, కొమరం సీతయ్య, లాలయ్య, రఘుబాబు, రవి వడ్డెలు, భక్తులు గిరిజన ఆచార సంప్రదాయాలతో తీసుకొస్తున్న క్రమంలో రెక్కల రామక్క ఆలయ ప్రాంగణ మార్గమధ్యలో వన దేవతలను ఎదుర్కోలు వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో వన దేవతలకు నీరు ఆరపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి జనసంద్రంలో వన దేవతలను ఆదివాసి సంప్రదాయాలు, డోలు వాయిద్యాలు, నృత్యాలు, శివ శక్తుల నడుమ తీసుకొస్తున్న క్రమంలో ఆలయ ద్వారం వద్ద భక్తులు, నీరు ఆరపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి వన దేవతలు ఆలయం వద్దకు రాగానే పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదర్శనలు చేసి వన దేవతలను, రెక్కల రామక్క తల్లి గద్దెలపై కొలువు తీరగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వనదేవతలను దర్శించుకున్నారు. వనదేవతలను భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి రెండు గంటలకు గంగ స్నానం, తెల్లవారుజామున 4 గంటలకు రెక్కల రామక్కతో కన్నుల పండువగా పూజారులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంను చూసి మొక్కులు చెల్లించుకున్నారు. వన దేవతల ప్రవేశంతో పెద్దూరు డోలు వాయిద్యాలతో మార్మోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక ఎస్సై రతీస్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంత్, కొమరం సత్యనారాయణ, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ టీచర్ కొమరం రాంబాబు, మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారావు, కొమరం సతీష్, కొమరం రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు, కొమరం సర్వేస్, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, అక్షర సమిధ వ్యవస్థాపకులు కిషోర్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుతారి కృష్ణ, వగలబోయిన సతీష్, పాయం సత్యనారాయణ, చందు, చంద్రం, ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు ఇల్లందు డిఎస్పి చంద్రబాను, మణుగూరు ఏఈఓ కొమరం లక్ష్మణ్, ఇల్లందు సిఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

- 27న నిర్వహించు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ
- డీఆర్ఓ పద్మశ్రీ



**ఖమ్మం, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్) :** ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు. ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీల నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

- స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య
- స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం
- జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య



**ఖమ్మం, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** జ్ఞానసమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యంగా పనిచేయాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిన వీరయ్య అన్నారు. ఖమ్మం నగరంలో గురువారం జరిగిన స్వేరోస్ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య ప్రకటించారు. స్వేరోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మొండితోక ఈదయ్య, కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షులుగా తగరం శ్రీకాంత్, మహేష్, గోవిందరాజు, కోశాధికారి రమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిలు సుధాకర్, వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నరసింహరావు, కృష్ణయ్య, మల్సూర్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య మాట్లాడుతూ... జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మార్కెట్ యార్డును సందర్శించిన పసుపు బోర్డు చైర్మన్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి సందర్శించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమితులైన తర్వాత తొలిసారి మార్కెట్ యార్డుకు వచ్చిన పల్లె గంగారెడ్డికి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలకవర్గ సభ్యులు జే.మల్లేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో పసుపు క్రయవిక్రయాలను పరిశీలించారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎండబెట్టిన తేమ శాతం లేకుండా తీసుకువచ్చిన పసుపునకు మంచి ధర లభిస్తుందన్నారు. కమిషన్ ఏజంట్లు కూడా రైతుల నుంచి ఎండిన పసుపును మాత్రమే యార్డుకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరి అపర్ణ, గ్రేడ్ సెక్రటరి శ్రీధర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్‌ను
# అరెస్ట్ చేసిన టీజీఏఎన్‌బీ సైబరాబాద్ పోలీసులు




**శేరిలింగంపల్లి జోన్ ప్రతినిధి, ఫిబ్రవరి20 (నినాదం) :** బెంగళూర్ కు చెందిన అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్ శతాబ్ది మన్నా ను పోలీసులు అరెస్టు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరరీలో ఉన్నాడు.నిన్న టీజీఏఎన్బీ, సైబరాబాద్ మియాపూర్ పోలీసుల దాడులు జరిపారని ఈ దాడులు బెంగుళూరు నుంచి వచ్చిన 24 సంవత్సరాల వయసున్న మహిళ శతాబ్ది మొన్న వద్ద 60 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు మాదాపూర్ డిసిపి వినీత్ తెలిపారు. వీరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నాడని ఆయన అన్నాడు బెంగుళూరు లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శతాబ్ది మొన్న కు వారెన్ కొకరంగో తో పరిచయమైందని ఆర్థిక ఇబ్బందుల వల్ల డ్రగ్స్ సరఫరా కు అంగీకరించినట్లు డిసిపి తెలిపారు. ఇందులో భాగంగా బెంగళూర్ నుంచి నిందితురాలు హైదరాబాదుకు డ్రగ్స్ సరఫరా చేస్తూ మియాపూర్ లో పట్టుబడినట్లు ఆయన తెలిపారు.నిందితురాలు వద్ద 6 లక్షల రూపాయలు విలువ చేసే 60 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, మరియు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా
# ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం




**ఖమ్మం, ఫిబ్రవరి20( నినాదం న్యూస్) :** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులను ఉచితాసనం మీద కూర్చోబెట్టి వారి కాళ్లు కడిగి , వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులు చిన్న చిన్న బహుమతులు తెచ్చి వారి అమ్మానాన్నలకి ఇవ్వడం జరిగింది. ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని , ఇప్పుడు చిన్న కుటుంబాలు ఏర్పడ్డాయని , ఉరుకుల పరుగుల జీవితంలో మానవతా విలువలు, కుటుంబ అనుబంధాలు తగ్గిపోతున్నాయని , తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు పూజనీయ భావం కలిగి ఉండాలని , విద్యార్థులకు తల్లిదండ్రుల విలువలు తెలియాలని ఇటువంటి ఫ్యామిలీ ఫెస్ట్ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఊహించిన దాని కంటే ఊహించని విధంగా తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం తమకు సంతోషంగా ఉందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత , డీన్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన
# వెల్‌నెస్ హాస్పిటల్స్ బృందం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం నిజామాబాద్ లోని ఆయన నివాసంలో వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్, జనరల్ మేనేజర్ ఎం.రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వెల్ నెస్ హాస్పిటల్స్ కొత్తగా నిజామాబాద్ లో బ్రాంచ్ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా వారిని మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే ప్రజలకు ముందు ముందు తక్కువ ఖర్చుతో మంచి సేవలు అందించాలని కోరారు. మేనేజింగ్ డైరెక్టర్స్ తాళ్ల సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేకనంద రెడ్డి లను మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

# వ్యవసాయ బావిలో క్రేన్ కూలి వ్యక్తి మృతి

- మరొకరి పరిస్థితి విషమం





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** వ్యవసాయ వ్యవసాయ బావిలో పూడికతీస్తుండగా ప్రమాదవశత్తు క్రేన్ కూలి వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని గట్ల నర్సింగాపూర్ శివారులో ఏడు మేకల సంపత్ వ్యవసాయ భావిలో పూడిక తీస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో కూలి పడింది. ఈ ఘటనలో గండికోట ఎల్లయ్య 70 అక్కడికక్కడే మృతిచెందగా, గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఎల్లయ్య నల్గొండ జిల్లా, తమ్మడపల్లి మండలం, మర్రిగూడెం వాసి వడ్డెర కులానికి చెందిన ఈయన జీవనోపాధి కొరకు ఈ ప్రాంతానికి వచ్చి బావులు తవ్వుతున్నాడు. ఘటనా స్థలాన్ని ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



నర్సంపేట, ఫిబ్రవరి 20(నినాదం ): 2004 -2005 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన మంద రవి గురువారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం అతని దహన సంస్కారాలకు 33500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.రవి కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న స్నేహితులు, ఉపాధ్యాయులు కలిసి నిధులు సేకరించి 33 వేల 5వందల రూపాయలు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి బ్యాచ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే.నాగార్జున కార్యదర్శి.గూడూరు సందీప్, కోశాధికారి ఆర్.హరీష్, ఎం.రాజు, బి.జగదీష్,ఎస్ రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేష్,దండు వెంకన్న, అశోక్, కార్తీక్,కృష్ణ, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాకుల పెద్ద చెరువులో దొంగతనంగా చేపలు లూటీ

- ఆర్థికంగా నష్టపోయానని లబోదిబోమంటున్న

బాధితుడు సుంకారి శ్రీకాంత్

- అధికారులే న్యాయం చేయాలని వేడుకున్నారు



డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్ద చెరువు(మాకుల )లో చేపలను కూన్య తండా వాసులు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలను పట్టుకుంటున్నారని మత్స్యకారుడు సుంకరి శ్రీకాంత్ మరిపెడ మున్సిపాలిటీ పెద్ద చెరువును లీజుకు తీసుకున్న బాధితుడు విలేకరులతో తన బాధను చెప్పుకున్నారు... రెండు సంవత్సరాలకు గాను పెద్ద చెరువు లీజుకు తీసుకొని సుమారుగా 10 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చుకుని పెట్టుబడి పెట్టానన్నారు.. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కూన్య తండా గ్రామస్తులు చెరువు కాపలదారులు లేని సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా కొందరు మూడు నెలల నుండి దొంగతనంగా చేపలు పట్టుకుంటున్నారని రెండు రోజుల క్రితం చెరువులో చేపలు పడుతున్న సమయంలో బానోత్ వెంకన్న,బానోత్ పండు ను పట్టుకోవడం జరిగిందన్నారు..కూన్య తండకు చెందిన మరో 10 మంది దొంగతనంగా చేపలు పడుతున్నారని పట్టుబడిన వారే వాళ్ల పేర్లను తెలియజేశారన్నారు.బంగారం కుదువ పెట్టి,అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానన్నారు.చెరువులో చేపల దొంగతనం చేసిన వారిపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.. పోలీస్ అధికారులు న్యాయం చేయవలసిందిగా బాధితుడు వేడుకున్నాడు..వారి వెంట మరిపెడ మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు కొప్పెర శ్రీనివాస్,గుగులోత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## బాలికకు ఆర్థిక సహాయం

**- మరిపెడ యాదవుల సంఘం**



డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిదపల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు...ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరపున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్,రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్,మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యసాధనకు విద్యార్థులు ఇష్టపడి చదవాలి



చింతపల్లి, ఫిబ్రవరి 20 ( నినాదం న్యూస్) :విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం ఇష్టపడి చదవాలని పి ఆర్ ఆర్.ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు.మండలంలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు గురువారం ఆయన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని ముందుకు సాగాలని, మాదక ద్రవ్యాలకు, విష సంస్కృతికి, ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండి చదవాలని ఆయన సూచించారు.విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని, గురువుల శ్రమను వృధా పోకుండా గమ్యం వైపు పట్టుదలతో పయనించాలని ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సుమారు 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతరెడ్డి, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యుడు కోటయ్య తదితరులు పాల్గొన్నారు .

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్) మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డేన్స్ లో గురువారం జరిగిన వర్కాల గ్రామానికి చెందిన యం.ఆర్.పి.యస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య కుమారుడు పవన్, పవిత్ర ల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జెల్ల యాదగిరి,ఎర్ర జగన్,మేకల వెంకటయ్య,ఆరెకంటి రాధాకృష్ణ,జంగయ్య, మాజీ యం.పి.టి.సి.లు బిక్కని కుమార్,చెట్టిపల్లి కిష్టమ్మ రాములు,డీలర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు

**-కాంగ్రెస్ నేత మహంకాళి స్వామి**




గోదావరిఖని ఫిబ్రవరి 19(నినాదం): ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నేత కౌశికహరి ఆరోపణలు చేస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నేత మహంకాలి స్వామి అన్నారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను శాశ్వత ఉద్యోగుల్ని చేసిన ఘనత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దే అని గుర్తుచేసారు. ఎన్నికల హామీ ప్రకారం ఇతర రాష్ట్రానికి చెందిన బీహార్ కార్మికులను వెళ్లగొట్టి ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. పీసీ పటేల్ కాంట్రాక్టు కార్మికులు ధర్నా చేస్తే యాజమాన్యంతో మాట్లాడి వారికి జీతాలు పెంచామన్నారు. లక్ష్మీ నగర్ ను అభివృద్ధి చేస్తున్నామని మార్చ్ 15వ తేదీ వరకు అన్ని రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ వాటర్ ఏర్పాటు చేసి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలే

- నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించాలే
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, (నినాదం): జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, మండలంలో ఉండే పైపు లైన్లు , బోర్ల పనితీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటే వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని, వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ. మల్లేశం, ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఏం పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై పటిష్ట నిఘా



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా కొనసాగాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గురువారం మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దులపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24గంటల ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్‌లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ ఎండిసి, మైనింగ్ అధికారులను అడిగి పరిశీలించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు,లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిలుపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3 గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక తరలించేందుకు వాహనాలుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టురుకు కమిషన్ చెల్లింపులు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్నాయంగా ప్రయివేటు వేయింగ్ మిషన్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం.క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**



భూపాలపల్లి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నివేదికలు అందచేయాలని తెలిపారు. పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో తరలించొద్దని భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. విద్యార్థులను నిశిత పరిశీలన తదుపరి మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనింతించాలని అన్నారు. తనిఖీకి వచ్చే అధికారులకు కూడా సెల్ ఓహిన్స్ అనుమతి ఉండదని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా. పరీక్ష వ్రాయడానికి అనువైన వాతావరణంతో పాటుబెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవిపాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

ఏపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ,ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): కోదాడ నియోజకవర్గ అభివృద్ధికై నిత్యం పరితపించే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపమ్మ సుధీర్ అన్నారు.గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో డైరెక్టర్ తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సోషల్ మీడియా వేదికగా ఉత్తమ్ దంపతులపై పట్టణానికి చెందిన ఓ వ్యక్తి చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.గెలిచిన ఏడాది లోపే 1200 కోట్ల రూపాయలతో తాగునీరు,సాగునీరు రోడ్లు,డ్రైనేజీ,కాలువలతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నది ఎమ్మెల్యే పద్మావతి అని అన్నారు. మత రాజకీయాలు, కుల రాజకీయాలు చేయడం ఉత్తమం దంపతులకు తెలియదని, మరోసారి అర్ధ రహితమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్,మల్లు వెంకట్ రెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస రావు,పొలంపల్లి వెంకటేశ్వర్లు,రాపాలి శ్రీను,చింతకుంట్ల సూర్యం,తమ్మనబోయిన వీరబాబు,జొన్నలగడ్డ మణెమ్మ,దొంగల నాగ వేణు,పోతుగంటి అభిరామ్ పాల్గొన్నారు.

## షరీఫ్ ఉరుసు ఆహ్వానం అందుకున్న భిల్యా నాయక్




చింతపల్లి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): మండలంలోని గొడకొండ్ల గ్రామం లోని హజ్రత్ జిందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ ఉరుసు ఆహ్వాన పత్రికను బి ఆర్ ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ కు గురువారం హైద్రాబాద్ లోని వారి నివాసం లో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా భీల్యా నాయక్ మాట్లాడుతూ సుహృద్భావ వాతావరణంలో ఉరుసు ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో యండి అక్బర్ , షేక్ షకుర్ ,సురుగు జంగయ్య , బందారు మదర్ , యండి జుబేర్ , ఎ. మనోహర్ , పి .శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలి

**-డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ**



చౌటుప్పల్,ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో శాశ్వత సూపరిండెంట్ నియమించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, వంద పడకల హాస్పిటల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటు లేకపోవడం శోచనీయమన్నారు. ఎక్స్‌రే, స్కానింగ్ పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికి రేడియాలిస్టు లేకపోవడంతో నిరుపయోగంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి శాశ్వత సూపరిండెంట్ నియమించాలన్నారు. ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ వెహికల్ ఉన్న డ్రైవర్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్టర్లో 15 మందితో నర్సులు ఉన్న పూర్తిస్థాయిలో పనిలో లేకపోవడం విచారకరమని అన్నారు. మండలంలో నేషనల్ హైవే విస్తరించడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో బేసిక్స్ బెడ్స్ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు. ల్యాబ్‌లో కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో ల్యాబ్ పనులు సజావుగా సాగడం లేదని అన్నారు. ల్యాబ్‌లో అత్యవసరంగా సిడిపి మిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రకాల మెడిసిన్‌ను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూమ్,గుడ్డేటి సుజిత్,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు సుక్క శ్రీకాంత్, బోయ పృధ్వి, బర్రె రవితేజ, ఆస్పత్రి రోగులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బిడ్డగా మీ ముందుకు వచ్చా

- -అమంచి సినిమాను ఆదరించి అభిమానించండి
- -అసందేశాత్మక చిత్రాలు నిర్మిస్తున్న అజగవా ఆర్ట్స్
- -అనేనెక్కడున్న మంచి సందేశాత్మక చిత్రం

సినిమా డైరెక్టర్ మాధవ్ కోదాడ



కోదాడ, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): కోదాడ పట్టణానికి చెందిన కళాకారులు చాలామంది సినీ పరిశ్రమలో రాణిస్తున్నారు. తమ ప్రతిభను కనబరుస్తూ అనేక చిత్రాలు నిర్మిస్తున్నారు. విజయాలను అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. గతంలో కూడా పట్టణానికి చెందిన కొందరు డైరెక్టర్లుగా సినిమాలు తీసి ప్రజల చేత ప్రశంసలు పొందారు. ఈ క్రమంలోనే....అజగవా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మించిన "నేనెక్కడున్న" సినిమా డైరెక్టర్ కోదాడ పట్టణానికి చెందిన మాధవన్ ను కోదాడను పట్టణ ప్రముఖులు అభినందించారు.గురువారం పట్టణంలోని రాయల్ బేకర్ లో సినిమా యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేనెక్కడున్న సినిమా డైరెక్టర్ మాధవన్ కోదాడ మాట్లాడుతూ... ప్రస్తుతం జర్నలిజం, సామాజిక కోణంలో నేనెక్కడున్న అనే చిత్రాన్ని హిందీ, తెలుగులో నిర్మించినట్లుగా తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత శాంప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తున్నారని , హీరో మిమో చక్రవర్తి, హీరోయిన్ శాషాచత్రి, ప్రముఖనటులు బ్రహ్మానందం పోసాని కృష్ణమురళి, తనికెళ్ల భరణి, షియాజ్ సిండే మహేష్ ముంజేకర్, ల తో పాటు చాలామంది సినీ పరిశ్రమ నటులు ఉన్నట్లుగా తెలిపారు. మంచి సందేశాత్మక చిత్రంతో ప్రజల ముందుకు వస్తున్నామని ప్రజలు ఆదరించాలని కోరారు. కోదాడ పట్టణ వాసిగా అందరికీ సుపరిచితమైన వ్యక్తిని, పట్టణ ప్రజలు ప్రతిభ ఉన్న వ్యక్తులను ప్రోత్సహిస్తుంటారని అన్నారు. రాబోవు చిత్రాలు కోదాడ పట్టణంతో పాటు వివిధ మండలాలలో ప్రతిభ ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తానని వారికి తప్పనిసరిగా సినిమాలో అవకాశాలు ఇస్తానని తెలిపారు. ఈనెల 28న ప్రేక్షకులకు ముందు రాబోతున్న చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో..... ఓ పిట్ట కథ డైరెక్టర్ చందు ముండేటి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం శంబిపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పలు వివాహ వేడుకలు, జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని శంబీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# అల్వాల్ ప్రజలకు అండగా ఉంటా

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారంఅల్వాల్ డివిజన్ ఆనందరావు నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించుట తన తక్షణ కర్తవ్యం అని అధికారులతో కలిసి కాలనీ వాసులతో అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ సమస్య మూడు ఇళ్లకు ఉన్నదని అధికారులతో కలిసి ఎలాగా సమస్యను పరిష్కరిస్తారని తొందరలో పరిష్కరించాలని అధికారులను కోరారు. తదనంతరం చినరాయుని చెరువులో అంటమాలజిస్ట్ ఏ ఈ అనిల్ కుమార్ తో కలిసి మస్కిటో లావా సైడ్ ఆయిల్ బాల్స్ ను వేశారు. పరిసర ప్రాంతాలను దోమల నుండి విముక్తి కలిగించాలని వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, రాజు, రామారావు కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు, వాసు శ్రీశైలం, శర్మ ,అంజేష్, ఆనంద్, ప్రకాష్, రేవతి, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్ అరుణ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేత



**అల్వాల్, ఫిబ్రవరి 20( నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ యాదవ నగర్ కు చెందిన పి రవితేజ కు మంజూరైన లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గురువారం అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు మేకల రాము యాదవ్ రెబ్బ వాసు ,సాయి గౌడ్, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ శ్రావణ్



**అల్వాల్, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** అభివృద్ధి పనులు నాణ్యత పరిమాణాలు పాటించాలని కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. గురువారం వెస్ట్ కృష్ణ నగర్, ఆంధ్ర బ్యాంకు వద్ద సీసీ రోడ్ల ప్రారంభించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజిగిరి డివిజన్ ఆంధ్ర బ్యాంకు వెస్ట్ శ్రీ కృష్ణ నగర్ లో దాదాపు 15 లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా పనులలో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు.మల్కాజిగిరి డివిజన్ 80% పైగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో డి. ఈ మహేష్, ఏ. ఈ నవీన్, రమేష్, నరేష్,రామకృష్ణ, నవీన్, నర్సింగ్ రావు, లక్ష్మన్, నందు యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు టీషర్టు పంపిణీ చేసిన సింగాపురం మాజీ సర్పంచ్ లచ్చయ్య

**చేవెళ్ల ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాబట్టి అసోసియేషన్ తరపున శంకర్‌పల్లి మున్సిపాల్టీ సింగాపురం వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ లచ్చయ్య కుమారుడు ప్రతాప్,పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ లు కలిసి గురువారం సంగారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులకు జెర్సీ టీ షర్టులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల శివకుమార్, రుద్రారం శ్రీధర్, చాకలి నరసింహ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రటరీ శివయ్య, క్రీడాకారులు నారాయణ, నవీన్, సురేష్, గౌతమ్, సంతోష్, సందీప్, అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

- బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** ఆడపిల్లల "బంగారు" భవిష్యత్తు, ఆర్థిక సాధికారతకై పనిచేస్తున్న "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" యాజమాన్యానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభినందనలు తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అన్నారు. ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం, నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షఙీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మైసిగారి శ్రావణ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సోదరి రేఖ గుప్తకి అభినందనలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య సమాజానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ సోదరి రేఖాగుప్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా వారికి శుభాభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కు వైశ్యులను గుర్తించి సోదరి రేఖా గుప్త కి ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి వైశ్యులకు రాజకీయాలలో గుర్తించినందుకుఈరోజు వారికి ఉప్పుగుడా జెండా వద్ద స్థానిక ఆర్యవైశ్య సమాజం వారిచే సంఘ మాజీ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త నేతృత్వంలో పలాభిషేకం చేయడమైనది. కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు ఐపిపి శ్రీధర మల్లికార్జున గుప్త, సంఘ ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త, కోశాధికారి పడకంటి వెంకటేశం గుప్త, అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యక్షులు ఇరుకుల్ల బిక్షపతి గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్త, ఉపాధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ గుప్త, దుగ్గి మధుసూదన్ గుప్త, కాపర్తి సత్యనారాయణ గుప్త, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ పెండెం లక్ష్మణ్ చిరంజీవి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## తుంగభద్ర వాగులో
# గల్లంతైన అనన్య



**అల్వాల్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** కొంపల్లి లోని అశోక్ అశోక్ లేలాండ్ కాలనీలో నివసించే మైనంపల్లి అనన్య( 27) వైజాగ్ లో గీతం కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం అవుతుంది. విజ్ఞాన యాత్రకు నలుగురు స్నేహితులతో కలిసి కర్ణాటక హంపికి రెండు రోజుల క్రితం వెళ్లారు .మంగళవారం మధ్యాహ్నం సరదా కోసం హంపిలోని తుంగభద్ర నది వద్దకు వచ్చారు .అక్కడ ఎత్తైన కొండపై నుంచి దూకి గల్లంతయింది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు అనన్య దగ్గర బంధువు. వివరాలు తెలుసుకున్న హనుమంతరావు ఘటన స్థలానికి చేరుకొని పోలీసుల సహాయంతో గాలింపు పనులను పర్యవేక్షిస్తున్నారు.

# వివాహాలకు ఆర్థిక సాయం

- రాధాకృష్ణ ట్రస్ట్‌తో పాటు పలువురి ఆర్థిక సాయం



**మహేశ్వరం, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గంకడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.42 వేలు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర అందించడం జరిగింది. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అందించారు. గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి 210000 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్. 25000 మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు 50000వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. వారికి తోడుగా , బీఆర్ఎస్ నాయకులు శ్రీను 10000, వార్డు మెంబర్ భీమన్ 4000, శంకర్ నాయక్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లాయక్ అలీ మహేష్ హెచ్ ఆర్ దాసు కిషన్ శ్రీకాంత్ వెంకటేష్ శ్రీశైలం కృష్ణ రతన్ సక్రు వినోద్ రవి నరేష్ నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్
# కమిటీ మెంబర్‌గా రవీందర్

- శుభాకాంక్షలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుని గా రవీందర్ నియమితులైన సందర్భంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి టి జి ఓ ఎస్ 2025 డైరీని అందజేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్ ను శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమన్వయంతో ఉంటూ కృషిచెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆమంచి శ్రీహర్ష, కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,కోశాధికారి బైపునేని మోహన్, ,ప్రశాంత్ కుమార్,కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కేపీ విశాల్‌గౌడ్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు సొంతం

- దుబాయిలో భారత బహుకరించిన
- కేంద్రమంత్రి రామదాస్ అథవలె చేతుల మీదుగా అవార్డు అందజేత
- 40 దేశాల ప్రతినిధులతోపాటు అవార్డును అందుకున్న కె.పి విశాల్‌గౌడ్






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ మహానగరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంకు చెందిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్ కుమారుడు యువ నాయకుడు కే పి విశాల్ గౌడ్ సామాజిక సేవా దృక్పథంతో అవిశ్రాంతంగా చేపట్టిన సామాజిక, రాజకీయ సేవాకార్యక్రమాలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని గుర్తించి దుబాయిలోని పామ్ జుమేరియా హెటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో కేపీ విశాల్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు. యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబ్కె వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్‌కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డైరెక్టర్ మొహమ్మద్ మాజ్మీ, డా. బహార్ అల్ హాదీ, ఇబ్రహీం యాహూద్, తదితర ముఖ్య నేతల సమక్షంలో అవార్డుల బహూకరణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కు చెందిన కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్దంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ చేయితనందించారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వందలాది వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమాలన్నీ కూడా ఆయన ప్రచారానికి దూరంగా, బాధితులకు అండగా నిలిచి సమకూర్చారు. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ పక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి కేంద్ర మంత్రి చేతుల మీదుగా కెపి విశాల్ గౌడు కు అవార్డును అందజేశారు. అంతర్జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్న కేపీ విశాల్ గౌడ్ కు పలువురు సామాజిక సేవ కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

రానున్న కాలంలో అత్యవసర పరిస్థితులలో కెపి విశాల్ గౌడ్ ప్రజలకు అండగా నిలిచి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిజాయితీపరుడు, సేవా తత్పరుడు ప్రసన్న హరికృష్ణ



జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): నిజాయితీ పరుడు, సేవా తత్పరుడు ప్రసన్నా హరికృష్ణకు అండగా నిలవండి అంటూ ఆయన అభిమానులు గురువారం జమ్మి కుంటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. జమ్మికుంటలో గొడిశాల రమేష్ డివిజన్ ఇంచార్జ్ అధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గదెపాక కుమార్ రాజా, మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్, మిదిదొడ్డి రమేష్, మాచర్ల శ్రీనివాస్, ప్రశాంత్, ప్రవీణ్, జమ్మికుంటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీగా గెలిస్తే ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన కరపత్రాన్ని పట్టభద్రులకు, ఉద్యోగ ఓటర్లకు పంచుతూ ప్రసన్న హరికృష్ణకు మద్దతు తెలుపాలని కోరారు. 19 ఏళ్లుగా ఉద్యోగం చేసూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు రాజీనామా చేసి ప్రజాసేవకు అంకితమై రూపాయికే ఆన్లైన్ కోచింగ్ ఇసూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో చేదోడువాదోడుగా అండగా నిలిచారన్నారు. కొందరు విద్య వ్యాపారంగా భావించే వారికి బుద్ధి చెప్పాలంటే నీతి నిజాయితీతో ప్రజాసేవ చేసేందుకు ఎమ్మెల్సీగా ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు మద్దతు తెలిపాలని వారు కోరారు. జమ్మికుంట పట్టణంలోని వాకర్స్ మైదానం వద్ద జిమ్ ల వద్ద, వ్యాపార కూడలిల వద్ద నిరుద్యోగులను, పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కాగా వారి ప్రచారానికి ఉద్యోగులు, నిరుద్యోగులు, పట్టభద్రుల నుండి విశేష స్పందన లభించడం కోసమెరుపు.

## ముగిసిన పోలీస్ వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమం



కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ): ముగిసిన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్ రిజర్వు వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా డిమొబిలైసెషన్ పరేడ్ నిర్వహించిన సాయుధ బలగాలు. ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మినారాయణ.ప్రతీ సంవత్సరం ఆర్మ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వహించే వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం గురువారంనాడు ముగిసింది. డిమొబిలైసెషన్ కార్యక్రమ పరేడ్ గురువారంనాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. సాయుధ బలగాల పోలీసులు ఈ పరేడ్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబంధించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్, వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ముగింపు సందర్భంగా డిమొబిలైసెషన్ పరేడ్ నిర్వహించామని, ఈ కార్యక్రమం ముగిసిందని డీసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్ , జానీమియా , శ్రీధర్ రెడ్డి , సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విమర్శలు తిప్పికొట్టండి
- అభివృద్ధే మంత్రంగా కాంగ్రెస్ పాలన
- కులమతాల పేరిట ఓట్ల రాజకీయాలు తగదు
- పార్టీ సమావేశంలో కార్యకర్తలకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి దిశానిర్దేశం



కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ):ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఖాయం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలో గురువారం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, దీని ఫలితాల ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు. పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు తీసుకు రావల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ పై ఉందన్నారు.

**కులమతాల పేరిట ఓట్ల రాజకీయాలు తగదు...** కుల మతాల పేరుతో ప్రతిపక్ష పార్టీలు ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. మతాల పేరిట ఓట్లు అడగడం కాంగ్రెస్ పార్టీ విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో అభివృద్ధే మంత్రంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే మహిళలకు ఉచిత బస్సు, రైతు అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని, దీంతో అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దరఖాస్తుదారులందరికీ ఆర్థిక సహాయాలు అందిస్తున్నామని, అంతేకాకుండా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్, ఎల్వోసీల పేరిట పేదలకు చేయూతనందిస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం చేసిన పనులు, చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కోరారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధే మనకు ప్రచార అస్త్రాలని, ప్రభుత్వం చేసిన పనులను చెప్పాలన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరైనా వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంగోని రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాచపల్లి సరిత, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, టి.శ్రీనివాస్ రావు, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, ఎస్.కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య,తమ్మనవేణి రమేశ్, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,ఆశిక్ పాషా, తాజ్, సమద్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మట్టి తవ్వకాలను పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్



కోరుట్ల నినాదం న్యూస్ (ఫిబ్రవరి 20) : కోరుట్ల పట్టణం శివారులోని ఏసుకొని గుట్టని ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు.మున్సిపల్ కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100% ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ రావు తీరును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది

- సంజయ్ పై వచ్చే విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు నిన్నొచ్చిన సునీల్ రావే దిక్కయ్యాడ
- పరిపక్వత, నీతిలేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావు
- బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు వినోద్ రావు, స్మార్ట్ సిటీ ప్రదాత,బిజెపి లోకి వెళ్ళగానే బండి సంజయ్ స్మార్ట్ సిటీ ప్రదాతనా
- మాజీ మేయర్ సునీల్ రావు పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం



కరీంనగర్ ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ )కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలు మానుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హితవు పలికారు. బిజేపీ అంతర్గత మిత్రుడు కేసిఆర్ శేర్వాకం వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలయ్యింది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నివర్గాలను ఆదుకుంటూ ప్రజా పాలన అందిస్తే చూస్తూ ఓర్వలేక బండి సంజయ్ అవాకులు చెవాకులు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కు మద్దతుగా సుడా చైర్మన్ ను విమర్శించిన మాజీ మేయర్ సునీల్ రావు వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,నరేంద్ర మోడీ గుజరాత్ లో నాడు ఎమ్మెల్యే కాకముందే ముఖ్యమంత్రి అయ్యారని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బండి సంజయ్ ఓడిపోలేదా అని, అంతమాత్రాన వీరిద్దరికీ కూడా రాజకీయ పరిపక్వత లేనట్టేనా మాజీ మేయర్ సునీల్ రావు అర్థం చేసుకున్నట్లు ఉందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి సునీల్ రావు పై ధ్వజమెత్తారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బిజెపియేతర పక్షాలు విమర్శలు చేస్తే కౌంటర్ ఇచ్చేందుకు నిన్న గాక మొన్న వచ్చిన మాజీ మేయర్ సునీల్ రావే దిక్కవడం చూస్తుంటే, బిజెపి పార్టీలో గత కొన్నాళ్ల నుంచి నాయకులుగా కార్యకర్తలుగా కొనసాగుతున్న వాళ్లు నుంచి కనీస స్పందన లేకపోవడం, బండి సంజయ్ బిజెపిలో బలహీన పడ్డట్లు కనిపిస్తోందన్నారు. క్రమశిక్షణ, పరిపక్వత లేని రాజకీయ వ్యభిచారి సునీల్ రావని ఆరోపించారు.టీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మేయర్ పదవి ఇప్పించాలని వినోద్ కుమార్ ను కరీంనగర్ అభివృద్ధి ప్రదాత స్మార్ట్ సిటీ ప్రధాన సునీల్ రావు ఈరోజు బిజెపిలో చేరగానే బండి సంజయ్ ని అదే నోరుతో కరీంనగర్ అభివృద్ధి ప్రదాతగా పోల్చడం రాజకీయ వ్యభిచారానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చే సునీల్ రావు ను చూసి ఊసరవెల్లి సిగ్గు పడుతుందని నీ డొర్ల సంగతి అవినీతి బాగోతం బహిర్గతం చేస్తే నువ్వు తట్టుకోలేవని హెచ్చరించారు.బిజెపిలోకి గతంలో వెళ్లిన నాయకులు ఎక్కడున్నారో నీకు కూడా అదే గతి పడుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని చూసిన సునీల్ రావు ను కాంగ్రెస్ పార్టీ తిరస్కరిస్తేనే బిజేపీలో చేరాడని మురికి నీటిని కలుపుకోవడానికి పార్టీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. సునీల్ రావు మాదిరిగా ఏ ఎండకు ఆగొడుగు పట్టే నాయకుడిని కాదు కాబట్టే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాకు సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని పేర్కొన్నారు.ఖబర్దార్ సునీల్ రావు ఇంకోసారి నిబద్ధత కలిగిన నాపై చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కాంగ్రెస్ పార్టీ సైనికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎండీ తాజ్,శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్,మామిడి సత్యనారాయణ రెడ్డి,బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్, అస్తపురం రమేష్,మ్యాకల నర్సయ్య,జూపాక సుదర్శన్, కాంపెల్లి కీర్తి కుమార్,సిరాజుద్దీన్, ఖమృద్దీన్,ఖలీల్,షైన్షా , భారీ,బషీర్,అమేర్, మాసూమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

- మార్చి 18 నుండి దేశవ్యాప్త నిరవధిక సమ్మె
- పోస్టల్ ఉద్యోగుల సంఘం గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్



జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): పోస్టల్ చట్టం 2023 ఉప సంహరించుకోకపోతే ప్రజల మద్దతుతో పోస్టల్ సమ్మె ఉధృతం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఉకంటి మహేందర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, కేంద్ర పోస్టల్ జాయింట్ కౌన్సిల్ అఫ్ యాక్షన్ నిర్ణయం మేరకు దశల వారి పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 18నుండి 20 వరకు మూడు రోజుల పాటు డిమాండ్ బ్యాడ్జ్ లను ధరించి దేశవ్యాపితంగా పోస్టల్ ఉద్యోగులు నిరసన తెలుపుతూ విధులకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.మూడో రోజు నిరసన కార్యక్రమంలో హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట పోస్టల్ ఉద్యోగులు నల్ల డీమాండ్ బ్యాడ్జ లను ధరించి తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేయనైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యు మహేందర్ మాట్లాడుతూ పోస్టల్ చట్టం 2023 వల్ల పోస్టల్ సేవలు ప్రైవేట్ - కార్పొరేట్ పరం కానున్నాయని, పోస్టల్ చట్టం 2023 సెక్షన్ 9 సెక్షన్ 10 ప్రకారం ప్రజల గొప్యతకు భంగం వాటిల్లే ప్రమాదముందని, ప్రజలకు జవాబు దారి తనంగా ఉన్న తపాలా వ్యవస్థను చట్టం లోని సెక్షన్ 10 ద్వారా తప్పించే ప్రయత్నం జరుగుతుందని అందుకే 150 సంవత్సరాలుగా ప్రజా సేవకే పేరొందిన వ్యవస్థనునిర్వీర్యం చేయడం హేయమైన చర్య అని అలాంటి చట్టాన్నీ ఉపసంహరించుకునేవరకుపోరాటంచేయడమే అని ఆయన తెలిపారు, నమ్మకానికి మారుపేరైన పోస్టల్ వ్యవస్థను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవడమే ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్ అని, 8వ వేతన కమిటీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 1 జనవరి 2026నుండి అమలు చేయాలనీ, ఎన్ పిఎస్, యూపిఎస్ పెన్షన్ స్కీములను రద్దు చేసి ఓపిఎస్ పెన్షన్ ను యధావిధిగా పునరుద్దరణ చేయాలనీ, గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులర్ ఉద్యోగులుగా హోదా కల్పించి పెన్షన్, గ్రాట్యుటీ ,ఆరోగ్య పథకం వర్తింప చేయాలనీ ఈ డిమాండ్ల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దశలవారి పోరాటం తర్వాత మార్చి 18 నుండి పోస్టల్ ఉద్యోగుల దేశవ్యాపిత నిరవధిక సమ్మె జరగబోతుందని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె జరిగితే ప్రజలకు పోస్టల్ సేవల్లో అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజనీకాంత్, మాజీ కార్యదర్శి చందనాల గోపి కిషన్, బత్తిని రాజకుమార్, చిలుకమారి ప్రవీణ్, కోలా సందీప్, సామల వేణుగోపాల్, శివంసింగ్, గ్రూప్ డి డివిజన్. కార్యదర్శి బానోత్ తిరుపతి నాయక్, సంకటి హరీష్ గ్రామీణ డాక సేవక్ నాయకులు సతీష్, స్వామి, రాజేష్, శివాజీ, అపూర్వ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- ప్రతి ఓటరును ఇంటి,ఇంటికి వెళ్లి కలవాలి
- నిరంతరం సమీక్ష,సమన్వయంతో పని చేయండి
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, ప్రణవ్



జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని,దానికి కో-ఆర్డినేటర్ లు సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలనీ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇళ్ళందకుంట,జమ్మికుంట మండల కో-ఆర్డినేటర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టభద్రుల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరును నేరుగా ఇంటికి వెళ్లి కలవాలని,పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని,పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో నరేందర్ రెడ్డి గట్టిగా కొట్లాడతారని అన్నారు.ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





జమ్మికుంట, ఫిబ్రవరి 20 : జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జిగా పనిచేస్తున్న రాధాకృష్ణ కుటుంబ సభ్యులను విలాసాగర్ గ్రామంలో పరామర్శించి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ, రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అండగా ఉండాలని ఆ మాతృమూర్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో వారికి వారి కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న ఎండి సలీం భాష మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం ఎగ్గని శ్రీనివాస్ రాకేష్ ఉమ్మడి సందీప్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేస్తా ....ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు



కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్ ):ఉన్న డబ్బును కాపాడుకోవడానికో ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీ గా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి ముందుకు వచ్చాను ఆశీర్వదించండి అని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక క్యాపిటల్ మ్యానుకు, కామన్ మ్యాన్ కు మధ్య జరుగుతుందని అన్నారు. కొంతమంది తాము సంపాదించిన కోట్లాది డబ్బుకు రక్షణ కల్పించడం కోసం రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేస్తున్నారని మరికొందరు సేవా దృక్పథంతో పోటీ చేస్తున్నారని అన్నారు పట్టభద్రులు ప్రజలు వాస్తవాలు గ్రహించి నిజాయితీపరుడికి సేవ గుణం ఉన్నవాడిని ఎన్నుకోవాలని కోరారు. సంపాదించిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ ఎన్నికలను కలుషితం చేస్తున్న అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సేవ లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు పలుకుతున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు మయమనే అభిప్రాయం ప్రజల్లో నాటు కోల్పోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్సీగా విజయం సాధిస్తే తనకు వచ్చే జీతాన్ని ప్రతినెల ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క అభివృద్ధి కోసం కేటాయించడం జరుగుతుందని దీనిని బాండ్ పేపర్లో రాసి ఇచ్చానని అన్నారు.స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన పోటీకి చిరునామాగా నేనున్నానని పట్టభద్రులు నమ్మకంతో గెలిపించాలని కోరారు. అనంతరం జమ్మికుంట రోడ్డు బస్టాండ్ కరీంనగర్ రోడ్డు లోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు బద్దుల రాజకుమార్, పా రెడ్డి రవీందర్ రెడ్డి, దాసరి కోటేశ్వర్ విన్సెంట్ జార్జ్, షాజు తామస్, మాడిశెట్టి ప్రసాద్, ఏనుగు మహిపాల్ రెడ్డి, తౌటం గోపాల్ విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా ఆర్డీఓ



కోరుట్ల నినాదం న్యూస్ (ఫిబ్రవరి 20):కోరుట్ల మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి గా కోరుట్ల ఆర్ డి ఓ జివాకర్ రెడ్డి గురువారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీఓ రామకృష్ణ వోదేల ఆర్ డి వో కు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ డీ ఓ జివాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు అందరూ కలసి మెలసి పనిచేసి జిల్లా లో ఉత్తమ కోరుట్ల మండల ప్రజా పరిషత్‌గా నిలవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ వోదెల రామకృష్ణ , ఎంపీవో కృపాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లపెల్లి లక్ష్మణ్‌ను సన్మానించిన పేట భాస్కర్



కోరుట్ల నినాదం న్యూస్ ( ఫిబ్రవరి 20): జాతీయ దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మణ్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. గురువారం కోరుట్ల లోని పేట భాస్కర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన తాళ్లపెల్లి లక్ష్మణ్ పలు దళిత బహుజన ప్రజా సమస్యలపై చర్చించారు. ఈనెల 22 న జగిత్యాల లో నిర్వహించనున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సుకు రావాలని భవిష్యత్తులో పలు సమస్యల పరిష్కారం లో కలిసి పనిచేద్దామని భాస్కర్ ను కోరారు. మొదటి సారి తన నివాసం కు వచ్చిన సందర్భంగా లక్ష్మణ్ ను సన్మానించినట్లు సిపిఐ పార్టీలో సీనియర్ నాయకులు గా సుదీర్ఘ అనుభవం గల నేత దళిత ప్రజా సమస్యల సాధనలో రాష్ట్ర వ్యాప్తంగా కలిసి పని చేద్దామనడం ను స్వాగతిస్తున్నమని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు, రాజు, భూమేష్ పాల్గొన్నారు.

## టీచర్ల హక్కులపై బరాబర్ మండలిలో గొంతెత్తుతా

### -నన్ను నమ్మి ఒక్క ఆదరించండి : మల్క కొమురన్న విజ్ఞప్తి



కరీంనగర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్ ): సమాజాన్ని తీర్చిదిద్దే విలువైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలన్నీ తనకు తెలుసునని, చాక్ పీస్ మొదలు బ్లాక్ బోర్డు దాకా.. మంచినీళ్ల నుంచి మరుగుదొడ్లదాకా ఎదుర్కొనే ప్రతి సమస్య మీద అవగాహన ఉందని కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. టీచర్లకు హక్కుగా రావాల్సిన వసతులపై, ఏళ్ల తరబడి ఉన్న సమస్యలపై బరాబర్ శాసన మండలిలో గొంతెత్తుతానని ఘంటాపథంగా చెప్పారు. సమయాభావం వల్ల ప్రతి ఒక్కరి దగ్గరికి రాలేకపోతున్నానని, పెద్ద మనసుతో అర్థం చేసుకొని తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని సవినయంగా విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం ఓ ప్రకటనలో తన విజ్ఞప్తిని తెలియజేశారు. ఒక ఉపాధ్యాయుడిగా మీ బోధన పద్ధతి, విద్యార్థులను మీరు తీర్చిదిద్దే తీరు అద్భుతం. కష్టపడి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన మీరు.పేద పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మీ విద్యుక్తధర్మాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నారు. మీ కృషి అనిర్వచనీయం. అభినందనీయం" అని టీచర్లను ఉద్దేశించి పేర్కొన్నారు. తానూ పెద్దపల్లి జిల్లా మారుమూల పల్లె బంధంపల్లిలోని వ్యవసాయ నిరుపేద కుటుంబంలో పుట్టినట్లు, నాన్నతోపాటు ఎవుసానికి ఆసరవుతూనే, అప్పన్నపేట సర్కారు బడి చెట్ల కింద సదువుకున్నట్టు తెలిపారు. ఇంటర్ కరీంనగర్ లో, ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చేసి తర్వాత పల్లవి విద్యాసంస్థలను స్థాపించినట్లు పేర్కొన్నారు. "30 ఏండ్ల నుంచి వేలాది మంది పిల్లలకు సదువు నేర్పుతున్న. చాక్ పీస్ కాన్నుంచి బ్లాక్బోర్డ్ దాకా.. మంచినీళ్ల కాన్నుంచి మరుగుదొడ్ల దాకా బడిలో ఉండే సౌలత్ లు, టీచర్ల కష్టం విలువ నాకు తెలుసు. ఒక ఉపాధ్యాయుడిగా సర్కారు నుంచి బరాబర్ హక్కుగా రావాల్సిన డీఏలు, పీఆర్సీ, ఇతర బకాయిలపై మండలిలో గొంతెత్తుతా" అని ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, జీవో 317, స్పౌజ్ బాధిత టీచర్ల సమస్యల పరిష్కారం, కేజీబీవీయూఆర్ఎస్ టీచర్ల రెగ్యులరైజేషన్, పేస్కేల్ అమలు, మోడల్ స్కూలు టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు, గురుకులాలకు సరైన టైమింగ్, పెండింగ్లోని మీ బకాయిల విడుదల సహా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై సర్కారుతో కొట్లాడేందుకు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరి ముందుకు వస్తున్నానని తెలిపిన కొమురయ్య.. ఈ నెల 27న జరిగే పోలింగ్ లో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రోజూ కొబ్బరి తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..!

**కొబ్బరిలో ఫైబర్, ఐరన్, మాంగనీస్, కాపర్ వంటి అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన న్యూట్రియంట్స్‌ని అందిస్తూ ఆరోగ్యాన్ని మెరుగుపరచే శక్తిని కలిగి ఉంటాయి. ప్రతిరోజూ కొబ్బరిని ఒక నిర్ణీత పరిమాణంలో తీసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి.**



**షుగర్ నియంత్రణ...**

కొబ్బరిలో సహజసిద్ధమైన హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతాయి. కొబ్బరిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె కూడా డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

**ఇమ్యూనిటీ....**

కొబ్బరిలో లారిక్ యాసిడ్, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలపరిచే పాత్ర పోషిస్తాయి. కొబ్బరి తినడం వల్ల శరీరం సంక్రమణలకు గురి కాకుండా రక్షితంగా ఉంటుంది.

**అధిక బరువు...**

కొబ్బరిలో మీడియం చైన్ ట్రైగ్లిసరైడ్స్ ఉండడం వల్ల ఇవి త్వరగా జీర్ణమై శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే కొబ్బరి తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల అధికంగా తినకుండా ఉండగలుగుతాం. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్ తగ్గించడానికి ఇది సహాయపడుతుంది.



**మెదడు ఆరోగ్యం....**

కొబ్బరిలో ఉండే సహజ ఖనిజాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది మెమొరీ పెంపొందించడంలో సహాయపడుతుంది. కొబ్బరిని తినడం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుంది.

**జీర్ణక్రియ....**

కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. దీని వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. గట్ హెల్త్ మెరుగుపడి ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది.

**చర్మానికి, జుట్టు ఆరోగ్యానికి...**

కొబ్బరిలోని హెల్దీ ఫ్యాట్స్ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మార్చడానికి సహాయపడతాయి. కొబ్బరి నూనెను జుట్టుకు అప్లై చేస్తే పొడిబారిన జుట్టు మృదువుగా మారుతుంది. జుట్టు ఊడడం తగ్గి దృఢంగా పెరుగుతుంది.

**కొబ్బరిని ఎలా తినాలి..?**

**- ఉదయం ఖాళీ కడుపుతో కొద్దిగా పచ్చి కొబ్బరి తినవచ్చు. - కొబ్బరిని తురిమి అన్నంలో కలిపి తినవచ్చు. - స్మూతీల్లో కొబ్బరి తురుము లేదా కొబ్బరి నీళ్లు కలిపి తీసుకోవచ్చు. - చట్నీల రూపంలో వాడుకోవచ్చు. - బేకింగ్ లో కొబ్బరి పొడి ఉపయోగించి న్యూట్రిషియస్ ఫుడ్స్ తినవచ్చు. - అయితే కొబ్బరి మితంగా తీసుకోవడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే కొన్నిసార్లు - అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. కాబట్టి ఒక పరిమితి పాటించి కొబ్బరి ప్రయోజనాలను ఆస్వాదించండి.**

# అమృతం... అమ్మ భాష

## తేనె కన్నా తీయనిది తెలుగు భాష - సంస్కృతికి మూలం మన తెలుగు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** తెలుగు భాష కమ్మదనం అనిర్వచనీయం. తేట తెలుగు పలుకు అమ్మ భాష ఒక్కటే. సకల భాషలకు మూలం. ద్రవిడ భాషకు తల్లిగా, ప్రాచీన భాషగా తెలుగు వరిల్లుతోంది. కొమ్మల్లోని పక్షులు తన కూతను మార్చుకోలేవు. భూమిపై ఉన్న ప్రాణులు తన భాషను మరువలేవు. కానీ, మనుషులైన మనం మాత్రం మాతృభాషకు ముసుగు తొడుగుతున్నాం. ఉగ్గు పాల భాష పలికేందుకు సిగ్గు పడుతున్నాం. తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వం చట్టాలు చేసినా, స్వచ్ఛంద సంఘాలు అవగాహన కల్పిస్తున్నా వెనుకబాటే కనిపిస్తోంది. నేడు 'అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం..






### - సంస్కృతికి మూలం..!

ఈస్ట్ ఆఫ్ ఇటాలియన్ గా పిలువబడుతున్న తెలుగు తేనె కన్నా తీయనిది. అమ్మ చేతి గోరు ముద్ద తెలుగు రుచి రాగాల పాలముద్ద తెలుగు అన్నది అక్షరాల సత్యం. సృష్టిలో మాట్లాడే శక్తి గల మానవుడు పుట్టిన తర్వాత ఏ భాషైతే మాట్లాడుతాడో అదే అతని మాతృ భాష అవుతుంది. క్రీస్తు పూర్వం 8వ, 7వ శతాబ్దంలో రచించిన ఐతరేయ బ్రాహ్మణంలో తెలుగు పదాల ప్రస్తావన కనిపించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆంధ్ర, తెనుగు, తెలుగు అనే మూడు పేర్లతో పిలిచే తెలుగు తెనుంగు, తెనుగు, తెలుగు, త్రిలింగ అనే ఐదు వ్యవహారాల్లో పిలువబడింది. పోర్చుగీసు వారు 8వ శతాబ్దంలో మన భాషను జెంతూ అన్నారు.

### - నేపథ్యం..!

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించాలని యునెస్కో ప్రకటించింది. యునెస్కో సభ్యత్వ మండలికి ఎన్నికైన బంగ్లాదేశ్ మాతృభాష దినోత్సవ నిర్వహణ గురించి ప్రతిపాదించగా ఐక్య రాజ్య సమితి మద్దతుతో 17 నవంబర్ 1989 న యునెస్కో ఈ ప్రకటన చేసింది. ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుండడం వలన ఒకటి, రెండు దశాబ్దాలలో వేలాది భాషలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రజలు తమ మాతృభాషలలోని మాధుర్యాన్ని గుర్తు చేసుకోవాలని, ఆయా భాషల సంస్కృతి వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని యునెస్కో పేర్కొంది. భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించటం, విద్యా బోధనలో మాతృభాషకున్న ప్రాధానాన్ని గుర్తించటం మాతృ భాషా దినోత్సవ లక్ష్యాలు.

### - మాతృభాషలో విద్యా బోధన జరగాలి..!

**గడ్డం లక్ష్మయ్య కవి, రచయిత, గాయకులు రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు (జయశంకర్ భూపాలపల్లి)**



మాతృభాషలో విద్యాబోధన జరుగడం శాస్త్రీయమైనది, సక్రమమైనది, సహజమైనది. దీనికి భిన్నంగా కనీసం ప్రాథమిక స్థాయి వరకైన మాతృ భాషలో బోధన జరపాలి. అసలైన తెలంగాణ భాష, మన యాస, భాషను కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలి. ప్రభుత్వ పరిపాలన కూడా మాతృభాషలో జరిగితే ప్రజాస్వామ్యానికి పరిపుష్టి ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో మాతృ భాషలో విద్యా బోధన చేస్తున్నారు. తెలుగు అధికార భాషా సంఘానికి పూర్తి అధికారం కట్టబెడితే మాతృభాష పరిడవిల్లు అవకాశాలు మెరుగు పడుతాయి. మాతృ భాష కాపాడుకోకపోతే తెలుగు జాతి తన ఉనికి కోల్పోయే ప్రమాదం ఉన్నది.

### - తెలుగు భాషను కాపాడుకునేందుకు అందరూ కృషిచేయాలి..!

**జాటోత్ రాంసింగ్ రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా కార్యదర్శి (జయశంకర్ భూపాలపల్లి)**



మాతృభాషను కాపాడుకునేందుకు ప్రభుత్వం ప్రజలు సమానంగా కృషి చేయాల్సిన అవసరమున్నది. మాతృభాషను ఇష్టపడి ఉపయోగించుకోవాలి. ఉపాధి కోసం ఇంగ్లీషు చదివితేనే కోట్లాది తెలుగు పిల్లలకు ఉపాధి దొరుకుతుందనేది భ్రమ. గతంలో పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చదివిన ఎంతో మందికి ఉద్యోగాలు లభించాయన్న విషయాన్ని మరిచిపోవద్దు. తెలంగాణ భాషలో పరిపాలన సాగాలి. పాఠ్యపుస్తకాల్లో మాతృభాష అమలు కావాలి. ముఖ్యంగా తెలంగాణ భాషలో కార్యకలాపాలు జరగాలి. మన భాష సౌందర్యాన్ని కాపాడుకోవాలి.

# మార్కెట్



## ఖాతాదారులకు గుడ్‌న్యూస్ చెప్పిన పంజాబ్ నేషనల్ బ్యాంక్..

ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో గృహ, ఆటో, కార్, ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్స్ ఉన్నాయి. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పీఎన్‌బీ వడ్డీ రేట్లను సవరించింది. ఐదు సంవత్సరాల తర్వాత ఈ నెల ఫిబ్రవరి 7న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 6.50శాతం నుంచి 6.25శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వడ్డీ రేట్ల తగ్గింపు తర్వాత పీఎన్బీ వివిధ పథకాల కింద గృహ రుణాల రేటును 8.15శాతానికి సవరించింది. మార్చి 31, 2025 వరకు వినియోగదారులు ముందస్తు ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్ ఛార్జీల పూర్తి మినహాయింపును పొందవచ్చని బ్యాంక్ తెలిపింది. సాంప్రదాయ గృహరుణ పథకంలో వడ్డీ రేటు సంవత్సరానికి 8.15 శాతం నుంచి ప్రారంభమవుతుందని.. నెలవారీ వాయిదా లక్షకు రూ.744గా ఉంటుందని పేర్కొంది. ఆటో రుణాలకు సంబంధించి.. కొత్త, పాత కార్ల ఫైనాన్సింగ్ కోసం వడ్డీ రేట్లు సంవత్సరానికి 8.50 శాతం నుంచి మొదలవుతాయని.. లక్షకు రూ.1,240 వరకు ఈఎంఐ ఉంటుందని పేర్కొంది. వినియోగదారులకు 120 నెలల ఎక్కువ రీపేమెంట్ టర్మ్ ఉంటుందని.. ఎక్స్-షోరూమ్ ధరలో వందశాతం ఫైనాన్స్‌ను ఆస్వాదించవచ్చని పేర్కొంది. ఎడ్యుకేషన్ రుణాల విషయంలో కనీస కార్డ్ రేటును సంవత్సరానికి 7.85శాతం తగ్గించింది. వినియోగదారులు డిజిటల్ ప్రక్రియ ద్వారా రూ.20లక్షల వరకు వ్యక్తిగత రుణాలు పొందవచ్చని పేర్కొంది. దీంతో బ్రాంచ్‌లు సందర్శించాల్సిన అవసరం ఉండదని.. పేపర్ వర్క్ సైతం ఉండదని చెప్పింది. సవరించిన రేట్లు 11.25శాతం నుంచి మొదలవుతాయని.. కొత్త రేట్లు ఫిబ్రవరి 10 నుంచి అమలులోకి వస్తాయని పంజాబ్ నేషనల్ బ్యాంక్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ నెల ప్రారంభంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ఆర్‌బీఐ పాలసీ రేటుకు అనుగుణంగా గృహ రుణాలతో సహా రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్లు కోత విధించిన విషయం తెలిసిందే.

## కొనసాగుతున్న మార్కెట్ల పతనం

### వరుసగా మూడురోజు నష్టాల్లోనే మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. వరుసగా మూడోరోజు మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్నది. ఫలితంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,672.84 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,794.15 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 75,463.01 పాయింట్లకు పతనమైంది. చివరకు 203.22 పాయింట్ల నష్టంతో 75,735.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.75 పాయింట్లు తగ్గి.. 22,913.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా కన్స్యూమర్ నష్టాలను చవిచూశాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, మెటల్, ఆయిల్, గ్యాస్, మీడియా, పవర్, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి రెండుశాతం వరకు, బ్యాంక్ ఇండెక్స్ 0.5శాతం వరకు పతనమయ్యాయి. నాట్కో ఫార్మా, కిర్లోస్కర్ ఆయిల్, ఐటీసీ, కజారియా సిరామిక్, సెరా శానిటరీ, బిర్లాసాఫ్ట్, గ్రైండ్‌వెల్ నార్టన్‌తో సహా 150కి పైగా స్టాక్‌లు బీఎస్ఇలో 52 వారాల కనిష్ఠానికి చేరుకున్నాయి.

## ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ పదవీకాలం పొడిగింపు

ముఖ్య ఆర్థిక సలహాదారు వీ అనంత నాగేశ్వరన్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో రెండేళ్ల పొడిగించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. దాంతో నాగేశ్వరన్ మార్చి 31, 2027 వరకు పదవిలో కొనసాగుతారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన 2022, జనవరి 28న సీఈఏగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన వివిధ ఆర్థిక విధానాలపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంతో పాటు కేంద్ర బడ్జెట్‌కు ముందు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేను రూపొందించడం ఆయన కార్యాలయం బాధ్యత. మాజీ క్రెడిట్ సూయిస్ గ్రూప్ ఏజీ, జూలియన్ బేర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్, విద్యావేత్త అయిన నాగేశ్వరన్.. కేవీ సుబ్రమణియన్ స్థానంలో ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియామకయ్యారు. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో మందగమన సంకేతాల మధ్య 2024-25 ఆర్థిక సర్వే రాబోయే ఆర్థిక సంవత్సరానికి 6.3-6.8 శాతం వృద్ధి రేటును అంచనా వేసిన కొద్దివారాల తర్వాత.. నాగేశ్వరన్ పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్రం అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ 6.4శాతం వృద్ధి చెందుతుందని అంచనా. నాగేశ్వర్ సీఈఏగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు.. 2019 నుంచి



2021 వరకు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో పార్ట్‌టైమ్ సభ్యుడిగా పని చేశారు. భారత్, సింగ్‌పూర్‌లో అనేక బిజినెస్ స్కూల్స్ పని చేశారు. నాగేశ్వరన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (MBA) డిగ్రీని పొందారు. 1994లో మసాచుసెట్స్ విశ్వవిద్యాలయం నుంచి ఫైనాన్స్‌లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన ఐఎఫ్ఎంఆర్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, క్రియా విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్‌లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

## మరిన్ని గమ్యస్థానాలకు విమానాలు

### లుఫ్తాన్స గ్రూప్‌తో కోడ్‌షేరింగ్‌ను విస్తరిస్తున్నట్లు ప్రకటించిన ఎయిర్ ఇండియా..!




లుఫ్తాన్స గ్రూప్‌తో కోడ్‌షేర్ భాగస్వామ్యాన్ని విస్తరిస్తున్నట్లు విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా గురువారం ప్రకటించింది. భారత్‌లోని 12 నగరాలు, యూరప్‌లోని 26 నగరాల్లోని 60 అదనపు మార్గాల్లో సేవలు అందించనున్నది. ఈ విస్తరణలో భాగంగా ఇండియా ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్‌తో కొత్త కోడ్‌షేర్ ఒప్పందంపై సంతకాలు చేశామని.. లుఫ్తాన్స, స్విస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ తో ప్రస్తుత కోడ్‌షేర్ ఒప్పందాలను విస్తరించిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ప్రస్తుతం కస్టమర్లకు యూరప్‌లోని గేట్‌వేలు (ఫ్రాంక్‌ఫర్ట్, వియన్నా, జ్యూరిచ్) కాకుండా యూరప్‌లోని మొత్తం 26 గమ్యస్థానాలకు, యూఎస్‌లోని మూడు గమ్యస్థానాలకు సేవలు అందించనున్నట్లు పేర్కొంది. తొలిసారిగా ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్‌తో సహా లుఫ్తాన్స గ్రూప్ ఎయిర్‌లైన్స్ నిర్వహించే కొన్ని సేవలకు 'AI' హోదా కోడ్ ఇచ్చింది. ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స గ్రూప్‌లోని మూడు విమానయాన సంస్థలు స్టార్ అలయన్స్‌లో ఉన్నాయి. తాజా ఒప్పందాల నేపథ్యంలో ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స, స్విస్ మధ్య మొత్తం కోడ్‌షేర్ మార్గాల సంఖ్య 55 నుంచి దాదాపు వందకు పెరుగుతుందని ప్రకటనలో పేర్కొంది. అదనంగా ఎయిర్ ఇండియా, ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్ మధ్య కొత్త ఒప్పందం 26 కోడ్‌షేర్ మార్గాలను జోడించింది. ఎయిర్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ నిపున్ అగర్వాల్ మాట్లాడుతూ.. తాము దీర్ఘకాల సంబంధాన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్తున్నామని.. కొత్త భాగస్వామ్యం తమ కస్టమర్‌లకు మరిన్ని గమ్యస్థానాలకు యాక్సెస్‌ను, లుఫ్తాన్స గ్రూప్ ఎయిర్‌లైన్స్‌లో యూరప్ అంతటా ప్రయాణించడంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అదనంగా భారత్, జర్మనీ, స్విట్జర్లాండ్ మధ్య ఎయిర్ ఇండియా, లుఫ్తాన్స గ్రూప్ ప్రస్తుత విమానాలు కూడా విస్తరించిన కోడ్‌షేర్ భాగస్వామ్యంలో కవర్ అవుతాయని ఎయిర్‌లైన్ చెప్పింది. లుఫ్తాన్స గ్రూప్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డైటర్ వ్రాంక్స్ మాట్లాడుతూ తమ సహకారాన్ని విస్తరించడం ద్వారా యూరప్, భారత దేశం మధ్య ప్రయాణ సౌకర్యాన్ని విస్తరిస్తామన్నారు.

## మళ్లీ ఆల్‌టైమ్‌హైకి బంగారం



దేశీయంగా బంగారం ధరలు మళ్లీ ఆల్‌టైమ్ హైకి చేరుకున్నాయి. బుధవారం ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ రూ.900 పుంజుకొని రూ.89,400లుగా నమోదైంది. తొలిసారి గత శుక్రవారం (ఫిబ్రవరి 14) ఇదే స్థాయికి ధరలు పెరిగిన విషయం తెలిసిందే. అయితే సోమవారం ఒక్కరోజే ఏకంగా రూ.1,200 పడిపోయింది. కానీ మంగళవారం రూ.300 పెరిగిన నేపథ్యంలో మళ్లీ రేటు రికార్డు గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడికి పెరిగిన డిమాండ్, భారతీయ విపణిలో హోల్‌సేల్, రిటైల్ నగల వ్యాపారుల కొనుగోళ్లు ధరల్ని పరుగులు పెట్టించాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇదిలా వుంటే హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ పుత్తడి రేటు రూ.700 ఎగబాకి రూ.87,650గా.. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.650 ఎగిసి రూ.80,350గా ఉన్నది. కాగా, ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తులం బంగారం ధర దేశీయ మార్కెట్‌లో రూ.10,010 పెరిగింది. జనవరి 1న రూ.79,390గానే ఉన్నది.

## పని వేళలకు అనుకూలంగా బస్సులు నడిపించాలి



మంథని ఫిబ్రవరి 20( నినాదం న్యూస్): ప్రభుత్వ కార్యాలయ పనివేళలో అనుగుణంగా బస్సులు నడిపిం చాలని మంథని కాంగ్రెస్ నాయకులు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ కు గురు వారం వినతిపత్రం అందజే శారు. మంథని బస్ డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జీ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండారి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్, మారక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

### -డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి




.సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) : డ్రగ్స్,మారకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు కరీంనగర్ రీజినల్ నార్కోటిక్ కంట్రోల్ స బ్ ఇ న్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యం లో నిర్వహించా రు.గురువారం సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అవగాహన సదస్సులో ఎస్సై రమేష్ మాట్లాడుతూ, సినిమాలు, స్నేహితుల ప్ర భావంతో విద్యార్థులు, యువకులు మత్తు పదార్థా లకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్,గంజాయి,మద్యం తదితర మత్తు పదార్థాల కు దూరంగా ఉన్నపుడే ఉన్నతస్థాయికి చేరుకుం టారని తెలిపారు. స్మార్ట్ఫోన్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తు విలువైన కాలాన్ని వృథా చేస్తున్నా రని అన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరై న అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు తెలిపారు. మంచి పుస్తకాలను చదువుకుంటూ వి జ్ఞానాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. అ నంతరంమత్తుపదార్థాలపై కలిగే దుష్ప్రరిణామా లపై ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యా య బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన మార్కెట్ డైరెక్టర్



.ధర్మారం ఫిబ్రవరి 20 ( నినాదం న్యూస్):ఈరోజు ధర్మారం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినారు. ఈ కార్యక్రమంలో నారా లచ్చన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం గంగారెడ్డి గంధం మహిపాల్ అల్వాల రాజేశం ఈదుల శ్రీనివాస్ యాదవ్ వడ్లకొండ అంజయ్య కాంపెల్లి రాజేశం ఎండి షకిల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పై ఆర్డీవోకు ఫిర్యాదు



.మంథని ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): తన భూమి పట్టా చేస్తానని 10,000 లంచం తీసుకొని పనిచేయకుండా తిప్పించుకుంటున్నాడని ముత్తారం ఆర్ఐ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవోకు తీర్థాలకు కొమురెల్లి గురువారం ఫిర్యాదు చేశారు. తనకు 9 గంటల వ్యవసాయ భూమి పట్టా చేపిస్తానని పదివేల రూపాయలు లంచం తీసుకొని ఇబ్బందుల గురి చేస్తున్నాడని పట్టా ఎందుకు కావడం లేదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ను అడుగుతే మీరు ఇచ్చిన డబ్బులు పాత తాసిల్దార్ కు ఇచ్చానని తన వద్ద ఆ డబ్బులు లేవని పేర్కొన్నట్లు రైతు తీర్థాల కొమురెల్లి ఆర్డీవోకు సాక్షాలతో సహా ఫిర్యాదు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంల పేర్కొన్నారు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి20 (నినాదం న్యూస్): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కౌటాల మండల విద్యాధికారి జి హనుమంతు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండల విద్యా వనరుల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ఆధార్ వివరాలు, అపార్ లను యుడైస్ ప్లస్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు.సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నానాజీ, నారాయణ సింగ్, సి.ఆర్.పి.లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -సీతక్క, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి



.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూర్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆమె పట్టభద్రులను కోరారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవాళ్లకు వర్తింపచేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గత పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం లక్షలోపు ఉద్యోగాలు ఇవ్వగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే 54,000 ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇంకా కొన్ని నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువతకు, పట్టభద్రులకు వారధిగా నిలబడబోతున్న ఊట్కూరు నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జిగా అభివృద్ధికి నిధులు ఎక్కువగా కేటాయించే విధంగా కృషి చేస్తున్నానన్నారు. ప్రాణహిత నది మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. నీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆమె స్పష్టం చేశారు. పేదల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువకులు అర్థం చేసుకొని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఊట్కూర్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తమ పూర్తి మద్దతు ప్రకటించాలని ఆమె పట్టభద్రులను కోరారు.అదిలాబాద్ ఎన్నికల ఇంచార్జ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రవళి రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే బొజ్జు, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్యాం నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్లు వేసిన ప్రజల గురించి ఆలోచన చేయరా

- విదేశాల్లోనే మీ పరిశ్రమలు...ఇండస్ట్రీలా
- మీ పదవులు చూసి మేము మురిసిపోవుడా
- డీఎస్సార్ ఇండస్ట్రీలు మంథనిలో ఏర్పాటు చేయాలే
- మంథని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బహిరంగ లేఖ



మంథని ఫిబ్రవరి 20( నినాదం న్యూస్): మంథని నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేస్తే ప్రజల గురించి ఆలోచన చేయరా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నాయకునిగా, మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గ ప్రజల తరుపున బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల కుటుంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు ఎనిమిది సార్లు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిష్టర్ అయ్యారని, ఐటీ మినిష్టర్‌తో మంథని ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బావిస్తే కనీసం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి అయిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి పుట్టిన గడ్డకు మేలు చేయాలని కోరారని, అయితే 40ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. కనీసం ధన్వాడ గ్రామంలోని ఒక్క బేంచీ అయినా వేయించారా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు, ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని అన్నారు. కేవలం మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని, కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు. మంథని ఎమ్మెల్యే, అయన తమ్ముని పేరిట ఆరు కంపనీలో డీఎస్ఆర్ సొల్యూషన్స్, డిటాస్ ల్యాబ్స్, డిటాస్ ఇన్ఫ్రా, స్పైరో ఇన్‌ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్ డాటా ఫార్మిక్స్‌లలో మంథని నియోజకవర్గం నుండి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస పార్టీకి మెజార్టీ ఇస్తుందని, అలాంటి కాటారం మండలాన్ని సైతం విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజవకర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యేను లేఖ ద్వారా కోరడం జరుగుతుందని, ఇప్పటికైనా మంథని నియోజకవర్గంలోని మంథనిలో ఒకటి, కాటారంలో ఒకటి ఐటీ కంపనీ, రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాద బీమాతో జర్నలిస్టులకు ధీమా



.జనగామ, ఫిబ్రవరి 20 : నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద భీమా ఉపయోగపడుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు ఆధ్వర్యంలో జనగామ జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు గల పలు సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగపురి నాగరాజు లతో పాటు టీ ఎస్ జే యూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నే ఉపేందర్, గౌరవ సలహాదారు చిల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఎం.శివ కుమార్, యూనియన్ ప్రతినిధులు పి.రాజు, చెల్లోజు నవీన్ చారి, ఓంకార్, అఫ్రోజ్, గన్ను కార్తీక్, వినోద్, లక్ష్మయ్య, పాండు, దేశాయ్ రెడ్డి, చిటుకుల అంజయ్య, గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు





- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

.మంథని ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఖమ్మం పల్లి, జిల్లాలపల్లి లోని ఇసుక తరలించే ఇసుక క్వారీ లను ఆకస్మికంగా సందర్శించారు. క్వారీ ప్రధాన రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై స్టేషన్ అధికరులను ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల వే బిల్స్ లోడ్ పరిమితి నీ పరిశీలించారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని అన్నారు. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డా. చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ , మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

- ఉపాధ్యాక్షులుగా సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా మహేందర్
- అభినందించిన పలు క్రీడా సంఘాలు




.సుల్తానాబాద్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. క రీంనగర్‌లోని హోటల్ మైత్రిలో బుదవారం తెలం గాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వ హించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, సం యుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటిం చారు. గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరం లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘ నంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తి ని ఇనుమడింపజేశారు.ఈ సందర్భంగా సంజీవ్ కుమార్, మహేందర్‌లు మాట్లాడుతూ తమను ఏ కగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘంబాద్యులంద రికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ జూడో సం ఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బం డ ప్రకాశ్,తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్య దర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రె డ్డి, ఉపాధ్యాక్షులు,మానేరు విద్యాసంస్థల అధినే త కడారి అనంతరెడ్డి,పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ సు రేశ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీనివాస్,ఉమ్మడి జి ల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు నందెల్లి మహిపా ల్, తుమ్మల రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మ ద్ కరీం,సీహెచ్ సంపత్‌రావు,గిన్నె లక్ష్మణ్, బసర వేణి లక్ష్మణ్, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెల్పుల సురేందర్, దాసరి రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, గాజు ల రాజమల్లు,దూడం రమేశ్, పారుపల్లి వెంకట ఉ మాపతి, ముస్తఫా,పారుపల్లి గుణపతి, అంతటి శంకరయ్య, బిట్ర శ్రీనివాస్, పాక మహేశ్,భైరగోని రవీందర్ గౌడ్, కుమార్ కిషోర్, ఎండీ యూనిష్ పాష, బాలసాని రాజ్ కుమార్ గౌడ్, దాసరి ప్రసా ద్, గెల్లు మధూకర్ యాదవ్, ఆలేటి సంపత్ కు మార్, తదితరులు అభినందించారు.

## మందుబాబులకు అడ్డాగా పట్టణ ప్రకృతి వనం



.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని గత ప్రభుత్వం పట్టణాల్లో ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మంచిర్యాల నగర పాలక సంస్థలోని వార్డు కార్యాలయం (నస్పూర్) లోని నస్పూర్ విలేజ్ లో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. నివాసాలకు దూరంగా ఉండడం, అధికారుల పర్యవేక్షణ లేక అధ్వానంగా తయారయింది. దీనికి తోడు మద్యం ప్రియులు తాగేందుకు ఈ స్థలాన్ని ఎన్నుకున్నారు. పకృతి వనంను మందుబాబులు అడ్డాగా చేసుకున్నారు. రాత్రి అయితే చాలు మద్యం తాగుతున్నారు. ప్రజలు ప్రకృతి వనం వస్తే మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. పోలీసులు రాత్రి వేళలో గస్తి నిర్వహించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా దివ్యదర్శనరావు



.సుల్తానాబాద్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్): తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావుని ఏకగ్రీవంగాఎన్నుకు న్నారు.జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కె. నరేందర్ ఎ న్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సుల్తానాబాద్ ఎం పీడీవో దివ్యదర్శనరావు ఎన్నికయ్యారు.ప్రధాన కా ర్యదర్శిగా కే శ్రీనివాస్ ఎంపీడీవో పెద్దపల్లి,కోశాధి కారిగా ఎం సురేష్ ఎంపీడీవో ముత్తారం, ఉపాధ్య క్షులుగా బి శైలజ ఎంపీడీవో రామగిరి,ప్రచార కా ర్యదర్శిగా జి తిరుపతి ఎంపీడీవో ఓదెల, అసోసి యేట్ సెక్రటరీగా రామ్మోహనాచారి ఎంపీడీవో పా లకుర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వై భాస్క రరావు ఎంపీడీవో ఎలిగేడు,ప్రవీణ్ కుమార్ ఎంపీ డీవో ధర్మారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక కాబడిన సభ్యులు మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని ఎన్నికల అధికారి ఉత్త ర్వులలో పేర్కొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



.మంథని ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల రాజేశ్వరి అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య సంబంధించి 2 లక్షల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు. రేణికుంట్ల రాజేశ్వరి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## శేష జీవితం సంతోషంగా గడపాలి



.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందుతున్న జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్ శేష జీవితం సంతోషంగా గడపాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సుదీర్ఘకాలంగా సంస్థ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల రక్షణలో ఆయన చేసిన కృషి మరువ లేమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు బండి రమేష్, అన్వేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎంకు ఘన స్వాగతం



.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్): శ్రీరాంపూర్ జీఎం గా శ్రీనివాస్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో గురువారం బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జీఎంను శాలువాతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, తిరుపతి, గొల్ల మహేందర్ పాల్గొన్నారు.

# 3 వేలుకే పట్టుబడ్డ సర్వేయర్

## మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**మంథని ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):**
మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడిలో భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ గురువారం రాత్రి రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి కథనం ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద సర్వేనెంబర్ 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ.17వేల డిమాండ్ చేశారు. ఈనెల 5న తొమ్మిది వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు దీంతో బాధితుడు రూ. 3000 బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంథని పట్టణంలో చాలా రోజుల తర్వాత ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉద్యోగుల్లో ఒకసారిగా కలకలం రేగింది. ఈ దాడుల్లో ఏసీబీ సిఐలు తిరుపతి, కృష్ణ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్, కానిస్టేబుల్ శ్రీకాంత్, హోంగార్డులు అశోక్, సంతోష్ లు ఉన్నారు.

## విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి

# ఇతరులకు తోడ్పాటు అందించాలి

### విద్యార్థులకు సహకరిస్తున్న మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థకు ప్రత్యేక అభినందనలు : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి20( నినాదం న్యూస్):**
బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం అవసరమైన శిక్షణ, పుస్తకాలు అందించేందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వికులకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే




మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### బీజేపీ జిల్లా ఎన్నికల ఇంచార్జి గార్లపాటి జితేంద్ర కుమార్



**కోదాడ/మోతే, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):**
ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డినిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ గార్లపాటి జితేందర్ కుమార్ కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతగిరి మండలం, మోతె మండల కేంద్రంలో పర్యటించారు. అనంతరం మోతే మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం మండల అధ్యక్షుడు బుక్యా శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయ సమస్యల పరిష్కారనికి బిజెపి కృషి చేస్తుందని ఎమ్మాల్సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు..రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ముందు రోజుల్లో బిజెపినే తెలంగాణకి శరణ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ ఇంచార్జి బొలిశెట్టి కృష్ణయ్య, అసెంబ్లీ కన్వీనర్ కనాగల నారాయణ, రాష్ట్ర నాయకురాలు సులోచన, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీను నాయక్, మోతే మండల అధ్య క్షుడు శంకర్ నాయక్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, ఉప్పుల రామచంద్రయ్య, కోడిశె వెంకన్న, రంగ, సైద నాయక్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# స్కూళ్ల కోసం భూములు పరిశీలించిన కమిషనర్, కలెక్టర్

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి20,(నినాదం న్యూస్):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి వివిధ మండలాలలో పరిశీలించిన భూ స్థలాల వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంక కు వివరించారు. గురువారం కూకట్ పల్లిలోని సర్వే నంబరు 1009 లోని హౌజింగ్ బోర్డు స్థలాల వివరాలను ప్లాన్ ప్రకారం వివరిస్తూ కమీషనరుకు వివరించారు. తరువాత కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం సర్వే నెం . 220 లోని20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కమీషనరు, కలెక్టరు పరిశీలించారు. అనంతరం కాప్రా మండలంలోని జవహార్ నగర్ లోని సర్వే నంబరు 12 లోని 20 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి గాను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మ్యాప్ ల ద్వారా వివరాలను తెలియజేసారు. ఈ పర్యటనలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, కాప్రా తహాసీల్దారు సుచరిత, కుత్బుల్లాపూర్ తహాసీల్దారు, తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన విద్య, భోజనం అందించాలి : కలెక్టర్ దివాకర టీఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
విద్యార్థులకు నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ



ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా బోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటిం చిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.

# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత




సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు.

ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ‘‘మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి’’ అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన ‘సిటడెల్ : హనీ బన్నీ’ ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం ‘రక్తబ్రహ్మాండ్’తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. ‘తుంబాడ్’ ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. ‘మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా’ అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.

# ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.



# రామ్‌చరణ్‌తో నటించనున్న రష్మిక



అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. ‘పుష్ప–2’తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా ‘ఛావా’ సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ‘ఛావా’ సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. ‘రంగస్థలం’ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు.

# ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా : కీర్తి కుల్హారి

పింక్’ చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. ‘‘ ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. ‘పింక్’ చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741